సంపుటం 11 సంచిక 294

స్థాపితము 1935 రిజిష్టరు నం H 45

గోలకొండపత్రిక

హైదరాబాద్ 24-9-1958 బుధవారం

సంపాదకుడు: ఎన్. నరోత్తమరెడ్డి ఎం. ఏ

4 పేజీలు
7 నయాపైసలు

100925

గజ్వేల్ నియోజకవర్గ ఉపఎన్నిక

హైదరాబాద్, సెప్టెంబర్ 23

మెదక్ జిల్లా గజ్వేలు ద్విసభ్య నియోజకవర్గంలో జనరల్ సీటు ఉప ఎన్నికకు నవంబరు 2 పోలింగు తేదీగా నిర్ణయింపబడినది. ఈ స్థానానికి ఎన్నికయిన ఆర్. నరసింహారెడ్డి (కాం) ఎన్నిక చెల్లనేరదని ఎన్నికల ట్రిబ్యూనల్ తీర్పు ఇవ్వడంవల్ల ఈ ఉపఎన్నిక అవశ్యకత ఏర్పడినది. ఎన్నిక కార్యక్రమం ఇలా కలదు:

నామినేషన్లకు చివరి తేదీ అక్టోబరు 3, స్క్రూటిని అక్టోబరు 6, ఉపసంహరణలు అక్టోబరు 9. పోలింగు అవసరమైనచో నవంబరు 2.

పాలిటెక్నిక్ భవనానికి శంకుస్థాపన

హైదరాబాద్, సెప్టెంబర్ 23

అక్టోబరు ఆఖరులో ఎ-బి-సి-డి- బ్లాక్‌లో పాల్గొనడానికి వస్తున్నప్పుడు ప్రధాని శ్రీ మహా ఉస్మానియా యూనివర్సిటీ క్యాంపస్‌కు సమీపాన రు. 10 లక్షలతో నిర్మింపబడే హైదరాబాదు పాలిటెక్నిక్‌కు శంకుస్థాపన చేయగలరు. ఈ సంస్థకు ప్రధాని ముఖ్య పోషకులు. 4 ఎకరాల స్థలంలో నిర్మింపబడే ఈ బిల్డింగుల్లో వర్క్‌షాపులు, తేలికపరీక్షలు, లెక్చర్ హాలులు, అడ్మినిస్ట్రేటివ్ బ్లాకులు, హాస్టళ్లు, స్టాఫ్ క్వార్టర్లు ఉండగలవు.

లెబనాన్‌లో నూతనాధ్యక్షుడు చెహాబ్ పదవీస్వీకారం

ప్రజలు ఆయుధాల వదలాలని, విదేశీ సైన్యాలు ఉపసంహరింపబడగలవని విజ్ఞప్తి

బీరుట్, సెప్టెంబర్ 23

నేడు అధికారాన్ని స్వీకరించిన లెబనాన్ అధ్యక్షుడు చెహాబ్, ప్రజలు ఐక్యంగా బాధ్యతతో మెలగాలని తమవద్దగల ఆయుధాల ప్రభుత్వానికి స్వాధీనం చేయాలని అపీల్ చేశారు. వీలయినంత త్వరలో విదేశీసైన్యం దేశంనుండి ఉపసంహరింపబడేలా చేయగలమన్నారు.

జనరల్ ఫాద్ చెహాబ్ లెబనాన్ అధ్యక్షునిగా నేడు అధికారాన్ని స్వీకరించారు. చెహాబ్ పదవీ విరమణ చేస్తున్న కామిల్లి చామోన్ నుండి బాధ్యత పుచ్చుకున్నారు.

చెహాబ్‌ను జులై 31వ తేదీన లెబనాన్ పార్లమెంటు అత్యధిక మెజారిటీతో అధికారానికి ఎన్నుకున్న విషయం పత్రికా పాఠకులు ఎరిగినదే. చెహాబ్ విచిత్రమైన పరిస్థితుల్లో అధికారానికి వచ్చారు. ఇతని తొలికర్తవ్యం ఇటీవలి సంఘటనలవల్ల వివిధ వర్గాలుగా చీలిపోయిన లెబనాన్ ప్రజలలో ఐక్యతను సాధించడమై ఉన్నది. ఈతను లెబనాన్‌లోని అన్ని రాజకీయ పక్షాల విశ్వాసాన్ని చూరగొన్నాడు.

చెహాబ్ త్వరలోనే కొత్త ప్రభుత్వాన్ని ఏర్పరచవలసి ఉన్నది. నూతన ప్రభుత్వ స్థాపనలో ఇప్పటివరకు ఆయుధాల వదలివేయని వర్గాల సమన్వయ పరచవలసి ఉన్నది రెండో ప్రముఖ సమస్య ప్రజల నిరాయుధులు చేయడం, గత అయిదు నెలలనుండి పాగిన లెబనాన్ క్లిష్టతలవల్ల దేశ ఆర్థిక పరిస్థితిగూడా అసంతృప్తికరంగా పరిణమించినది దీనినిగూడా నూతన అధ్యక్షులు సరిచేయవలెను.

సమానత్వం, గౌరవ ప్రాతిపదికపై అన్ని రాజ్యాలతో లెబనాన్ స్నేహ సంబంధాల కోరుతున్నదని అరబ్ లీగ్‌ను పటిష్టం చేయాలని అరబ్ రాజ్యాలతో సన్నిహిత సహకారాన్ని తాము నిజాయితీతో కాంక్షిస్తున్నామని చెహాబ్ లెబనాన్ పార్లమెంటులో ప్రసంగిస్తూ పేర్కొన్నారు. చెహాబ్ ప్రజలు ఆయుధాల వదలివేయాలని విదేశీసైన్యాలు వీలయినంత త్వరలో లెబనాన్‌నుండి వెళ్ళిపోవాలని కోరారు.

లెబనాన్ ఇటీవలి ఘర్షణలందు మరణించిన వారికి చెహాబ్ శ్రద్ధాంజలి అర్పించారు. వీరి ఆత్మత్యాగం వృథా కారాదన్నారు. లెబనాన్ భాని ప్రజల ఆధారంగానే స్థిరపడాలని ప్రజలు వారి బాధ్యతల గుర్తించాలని న్యాయాన్ని గౌరవించాలని అభ్యర్థించారు లెబనాన్ స్వాతంత్ర్యం మరియు సంఘటితత్వాన్ని పరిపోషించుటకు దేశ రాజ్యాంగాన్ని న్యాయ చట్టాలను గౌరవించుటకు చెహాబ్ దీక్ష గైకొన్నారు.

అధికోత్పత్తి పంజాబ్ మంత్రుల పర్యటన

చండీఘర్, సెప్టెం 23

వచ్చే రాబి పంట యెక్కువ భూభాగములో పండించాలని రైతులను ప్రోత్సాహపరచేందుకు పంజాబు మంత్రులు జిల్లాల పర్యటించుటకు నిర్ణయించుకొన్నారు. తొమ్మిది మంది మంత్రులు తలా రెండు జిల్లాలకొప్పున పర్యటించగలరు

ఆహార కొరతనుబట్టి ఉద్దేశముతో పంజాబు మంత్రిమండలి యీ నిర్ణయాన్ని తీసుకొన్నది.

పాక్ విదేశాంగ విధాన విఫలత

పాకిస్తాన్‌లో ఇండియా మాజీ హైకమీషనర్ శ్రీదేశాయి ప్రసంగం

బొంబాయి, సెప్టెం 23

పాకిస్తాన్ విదేశాంగవిధానం దాని పొరుగు రాజ్యాలయిన అఫ్గానిస్తాన్ భారత దేశాలతో గాని లేక మధ్యప్రాచ్యంలోని అరబ్ రాజ్యాలతోగాని సన్నిహిత స్నేహ సంబంధాల ఏర్పరచుకొనడంలో ఫలప్రదం కాలేదని ఈవిషయాన్ని పాకిస్తాన్ ప్రజలు నాయకులు గ్రహించారని పాకిస్తానులో హైకమీషనర్‌గా ఇంతకుముందు పనిచేసిన సి. దేశాయి ఇక్కడ పేర్కొన్నారు.

పాకిస్తాన్ విదేశాంగ విధానం సహేతుక తటస్థవిధానంగా మారాలని అన్నారు వీరు.

రోటరీక్లబ్ సమావేశంలో ప్రసంగిస్తూ వీరుపమశాన్యాయముల దృష్ట్యా కాశ్మీర్ తమకు చెందాలని పాకిస్తానీయులు వాంఛిస్తున్నారని ఆయన చట్టబద్ధంగాను న్యాయబద్ధంగాను భారతదేశానికి కాశ్మీర్ చెందగలదని వారికి తెలుసనిఅన్నారు. పాకిస్తాన్‌లో పరిస్థితులు సక్రమంగాలేవు, అక్కడి పరిముఖులు పత్రికలు భారతదేశాన్ని తమకు శత్రుదేశంగా చిత్రించడంకద్దు. అంతర్జాతీయ వ్యవహారాలకు సంబంధించినంతవరకు పాకిస్తాన్ ఒక కూటమికి చెందినరాజ్యమని అన్నిరాజ్యాలు గ్రహించాయని దేశాయి పేర్కొన్నారు.

.....

విద్యా మంత్రి శ్రీ ఎస్. బి. పి. పట్టాభి రామారావు 25 వ తేదీ సాయంత్రం బయలుదేరి విశాఖ జిల్లా టిరర్స్ గిల్డు వార్షిక సమావేశంలో పాల్గొనేందుకు వాల్తేరు వెళ్తారు. తిరిగి ఆయన 29 న వస్తారు.

హోం మంత్రి శ్రీ కె. వి. రంగారెడ్డి 25 వ తేదీ ఉదయం తిప్పర్తి, నల్లగొండలలో పర్యటనకు వెళ్ళి మరునాడు తిరిగి వస్తారు.

నాస్తిక మహా సభల వాయిదా

హైదరాబాద్, సెప్టెం 23

"గత ఆగస్టు 23, 24 25 తేదీలలో జరుపాలనుకున్న నాస్తిక మహాసభలను (వరంగల్ జిల్లా, నర్సంపేటాలూకా) కావాపురంలో కలరా వ్యాధి వ్యాపించి ఉన్నందు వల్ల ఈ నెల 23, 27, 23 తేదీలకు వాయిదా వేసియుంటిమి కాని వ్యాధి ఇంకా తగ్గుముఖం పట్టలేదు అందుకని సభలను కాలనిర్ణయంలేకుండా వాయిదా వేస్తున్నామని నాస్తికమహాసభలనిర్వాహకుల తరపున రెడ్డి ప్రకటిస్తున్నారు.

కాంబేవద్దలభ్యమయ్యే నూనె సంపద

ఇప్పుడే నిర్ధారించడానికి వీలులేదని శ్రీమాలవీయ

కొత్తఢిల్లీ, సెప్టెంబర్ 23

కాంబేవద్ద కనుగొనబడిన నూనెగనిని గూర్చి ప్రదర్శింపబడుచున్న సంతోష ఉత్సాహాలు సబబైనవేనని కాని ఇక్కడ వాణిజ్య ధోరణిలో అవసరమైనంత నూనె ఉత్పత్తి కాగలదని ఇప్పుడే చెప్పడం అతిశయోక్తి కాగలదని నేడు లోకసభలో గనులు మరియు నూనెశాఖ మంత్రి కె.డి.మాలవీయ వివరించారు.

వివిధ మంత్రిత్వ శాఖల డిమాండ్లపై జరిగిన చర్చలో పాల్గొంటూ వీరు పత్రికలలో వస్తున్న వార్తలు కొంత అతిశయోక్తులతో కూడుకొని ఉన్నవన్నారు. ఇంకా బూ కెక్ గనివద్ద డ్రిల్లింగ్ పనులు చేపట్ట బడలేదని నూనె మరియు గ్యాస్ ఇప్పుడు మిశ్రితంగా ఈ గనినుండి వెళ్ళుతున్నదని తెలిసారు ఇప్పుడే త్వరపడి డ్రిల్లింగ్ పనుల ప్రారంభించకుండ జాగరూకతగా క్రమబద్ధంగా నూనె వెలికితీసే పనులు ప్రారంభింపబడగలవని వివరించారు. మాలవీయ ఇంకా ఇక్కడి నూనెగనిని గూర్చి చాలా అంశాలు తెలుసుకొనబడవలసి ఉన్నాయన్నారు. నూనెగనుల త్వరకం గూర్చి జరిగిన కృషిని పేర్కొంటూ జ్వాలాముఖవద్ద త్రవ్వకాలవల్ల అక్కడ గ్యాస్ మాత్రమే ఉన్నదని తేలినదని హుస్సార్ పూరు వద్ద ఇంకా నూనె ఊరు మట్టానికి త్రవ్వకం పనులు నిర్వహింపబడలేదని బహుశః అక్కడగూడా నూనెదొరకవచ్చునని అభిప్రాయ పడినారు మనకు ఎక్కువ నూనెగనులు దొరికి మన ఆర్థిక పరిస్థితిలో అంశనకమైన మార్పు రాగలదన్నారు.

.....

గ్రామాలకన్నా పట్టణాలపై ఉపాధ్యాయుల మోజు

విద్యామంత్రి పట్టాభి రామారావుగారి వివరణ

హైదరాబాద్, సెప్టెం 23

ప్రభుత్వ స్కూళ్లలో పని చేయుటకు రిక్రూట్ చేసుకొన బడిన ఉపాధ్యాయులు గ్రామీణ ప్రాంతాలు కాదుకదా కొసకు జిల్లా ప్రధాన కేంద్రాలలోగూడా పని చేయుటకు వెనుకాడు తున్నారని విద్యామంత్రి ఎస్ బి పి పట్టాభి రామారావుగారు నేడు సూచించారు.

పత్రికా ప్రతినిధులతో మాట్లాడుతూ నల్లగొండలోని ఒక పాఠశాలలో కొందరు ఉపాధ్యాయులు నియమింపబడగా వారు డ్యూటీలో చేరలేదని ఇందువల్ల చాలాకాలంవరకు ఆ జాగీరు పూరింప బడలేదని ప్రతి ఉపాధ్యాయుడు తాను పట్టణంలో నియమింపబడాలని కాంక్షిస్తాడని అన్నారు

కరాచిలో లీగ్ నాయకులకు శృంగభంగం

బాష్పవాయు ప్రయోగం, 144 సెక్షన్ అమలు

కరాచి, సెప్టెం 23

144 సెక్షన్‌ను ఉల్లంఘించి ముస్లిం లీగ్ అధ్యక్షుడు ఖాన్ అబ్దుల్ ఖయ్యూమ్ ఖానుకు స్వాగత మివ్వడానికి కంటోన్మెంట్ రైల్వే స్టేషన్‌లో ప్రోగయిన ప్రజలపై కరాచి పోలీస్ నేటి సాయంత్రం బాష్పవాయు ప్రయోగాన్ని చేసినది.

లీగ్ నేషనల్ గార్డుల ప్రభుత్వం నిషేధించినందువల్ల ఏర్పడిన పరిస్థితి చర్చించుటకు రేపుఇక్కడ జరుగనున్న ముస్లింలీగ్ వర్కింగ్ కమిటి సమావేశంలో పాల్గొనుటకు ఖాన్ అబ్దుల్ ఖయ్యూమ్‌ఖాన్ రాజా గజన్‌ఫర్ అలిఖాన్ యూసుఫ్ హారూన్ తదితరులు వచ్చారు. వీరు బాష్పవాయు ప్రయోగానికి గురి అయి స్పృహతప్పి పడిపోయినారు ప్రజల ఉద్దేశించి మాట్లాడటానికి జీపుపైకి ఎక్కగూడిరు క్రిందపడినారు ప్రజలు పోలీసుల భయానికి అటుఇటు చెదరిపోగా వీరిని చూచేవారే లేకపోయారు తుదకు పోలీసులే లేవనెత్తి ఫస్ట్‌క్లాస్ వెయిటింగ్ రూమ్‌లోకి చేర్చారు.

లీగ్ నాయకులు ప్రజలరైల్వేస్టేషన్ వద్ద గుమిగూడవలసినదిగా చేసిన అపీల్‌పై ప్రజలు అక్కడ ప్రోగైనారు. దీనివల్లపరిస్థితి ఉద్రిక్తమై శాంతి భద్రతలకు భంగంకలుగగలదని కరాచి జిల్లామేజిస్ట్రేటుఖానించి 144 సెక్షన్‌ను అమలు పరచారు. రైల్వే స్టేషన్ వద్ద పోలీస్ బందోబస్తు పెంచబడినది రైలు నుండి ఖాన్ అబ్దుల్ ఖయ్యూమ్‌ఖాన్ దిగగానే ప్రజలు ముందుకువచ్చి నినాదాలు చేయ మొదలుపెట్టారు. గోలమొదలైనది. పోలీసులుపరిస్థితినిఅదుపులోనికి తేవడానికి చేసిన ప్రయత్నము వ్యర్థమైనది కొసకు బాష్పవాయు బాంబులు ప్రయోగింపవలసివచ్చినది. పోలీసులపై ప్రజలు రాళ్ళు కురిపించారు. బస్సులపై ఉద్రిక్త ప్రజలు రుద్రి కిడికి అద్దాల పగులగొట్టినది పోలీసులు ఒకటి రెండు స్థలాలలోలాఠీ ఛార్జి చేయవలసి వచ్చినది.

రక్షణ గృహాలలో నిర్బంధించబడిన స్త్రీలు

విడుదల చేయాలనే దరఖాస్తుల త్రోసివేత

మీరట్, సెప్టెం 23

ప్రస్తుతం డెహ్రాడూన్ రక్షణ గృహంలోఉన్న ఏడుగురు స్త్రీలను విడుదల చేయవలసిందిగా పెట్టుకొన్న అనేక దరఖాస్తుల్ని మీరట్ సబ్ డివిజనల్ మేజిస్ట్రేట్ శ్రీ రామలాల్ పాండేలీ నిరాకరించారు.

ఈ స్త్రీలను వ్యభిచార గృహాల నుండి అరెస్టుచేసి రక్షణ గృహాలలో చేర్చారు

వారి విషయమై విచారణ జరిపే ముందు నిర్బంధంలో ఉంచబడిన వారితరపున న్యాయవాది వాదించాడు. ఆస్త్రీలు యికముందు వ్యభిచార వృత్తిని అవలంబించరని గ్యారంటీ యివ్వగల మన్నాడు.

కాని మేజిస్ట్రేట్ ఆవాదాన్ని అంగీకరించక దరఖాస్తుల్ని త్రోసివేశారు

ఉద్యోగులరిటైర్‌మెంట్ వయస్సు

కేంద్ర ప్రభుత్వ ప్రకటన

కొత్తఢిల్లీ, సెప్టెం 23

ప్రస్తుతానికి ఉద్యోగుల రిటైర్‌మెంటు వయస్సు 55 సంవత్సరాలు. ప్రభుత్వ అవసరాలబట్టి వారి సర్వీసు తొలిసారిగా రెండు సంవత్సరాలు. ఆ తరువాత అవసరమైతే మరో ఏడు పొడిగింపబడవచ్చును.

పాడిగింపు సర్వీసు నిపుణులు

సర్వీసు పొడిగింపు నిపుణులు సాంకేతిక యోగ్యతలు కలవారి విషయంలో ఉదారంగా జరుపబడుతుంది ప్రత్యేక పరిస్థితుల్లో యీ పొడిగింపు మూడు సంవత్సరాలకు మించిగూడా చేయబడగలదు అని కేంద్ర ప్రభుత్వ ప్రకటన ఒకటి తెలియచేస్తున్నది

తెలంగాణ ప్రయివేటు కళాశాలల స్వాధీనం

నల్లగొండ కళాశాలతో ప్రారంభించాలని ప్రభుత్వ నిర్ణయం: విద్యామంత్రి వివరణ

హైదరాబాద్, సెప్టెం 23

1958 లో తెలంగాణలో నెలకొల్పబడిన ఏడు ప్రయివేటు కళాశాలలూ తీసుకొని నిర్వహించాలని ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం నిర్ణయించినదని విద్యామంత్రి శ్రీ పట్టాభి రామారావు నేడు వెల్లడించారు.

అందు ఆరు ఆర్ట్సు కళాశాలలు ఒకటి సైన్సు కళాశాల.

నల్లగొండలోని నాగార్జున కళాశాలను తీసుకోవడానికి ఉత్తర్వులు జారీ అయినవి, మరి రెండు కళాశాలలు ఈ సంవత్సరాంతంలోగా తీసుకోబడుతాయి. ఆరిక పరిస్థితి అనుకూలించినప్పుడు మిగిలిన వాట్లు కళాశాలలూ తీసుకోబడుతాయి.

అవి ఆర్థిక దుస్థితిలోపడి సరియైన పరికరాల్ని సమకూర్చ లేకపోతున్నందున ప్రభుత్వం తీసుకోవలసి వస్తున్నదని మంత్రి అన్నారు తాల కళాశాలలు పాత గోదాములలో నెలకొల్పబడినవి. వీటిలో అధ్యాపకుల కొరత ఉంది. విద్యార్థాయిని పరిపోషించడానికై వీటిని తీసుకోవాలని విద్యార్థులు, ప్రజలూ కోరుతూ వచ్చారు.

.....

ఎరువుల వ్యాపార క్రమబద్ధీకరణ

హైదరాబాద్, సెప్టెం 23

అక్టోబర్ మొదటితేదీనుండి 1957 ఎరువుల కంట్రోలు ఉత్తర్వును అనుసరించి లైసెన్సుపొందినవ్యక్తులు మినహా ఇతరులు ఎరువుల వ్యాపారం చేయుట అనుమతింపబడదని ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వము నేడు ప్రకటించినది.

హైద్రాబాద్‌లో పబ్లిక్ ఆర్థిక సంస్థ

స్టాటిస్టిక్స్ బ్యూరోలో త్వరలో ఏర్పాటు

హైదరాబాద్, సెప్టెం 23

ఎకనామిక్స్ మరియు స్టాటిస్టిక్స్ బ్యూరోలో త్వరలో పబ్లికు ఫైనాన్సు సంస్థ నెలకొల్పబడుతుంది.

రాష్ట్రప్రభుత్వం, స్థానిక సంస్థల ఆదాయం, ఖర్చు ఋణాలను గురించి అన్నివిధాల వివరాలనూ సేకరించి వాటి మంచిచెడ్డల్ని ఈ సంస్థ పరిశీలిస్తుంది.

ఆంధ్రప్రదేశ్, యితర రాష్ట్రాలు కేంద్రప్రభుత్వ పన్నుల వ్యవస్థనుకూడ పరిశీలిస్తుంది. అమ్మకంపన్ను, భూమిశిస్తు, నీటిపారుదల మోటార్ పన్ను మున్నగువాటిని పరిశీలిస్తుంది ఎస్టేటురేట్లు తదితర అంశాల్నికూడ సమీక్షిస్తుంది.

వ్యవసాయం మున్నగు రంగాల ఆదాయ అంచనాల్నికూడ పరిశీలించే జాతీయ ఆదాయ సంస్థ ఆనేరికూడా నెలకొల్ప బడుతుంది.

...—

పన్నులు సక్రమంగా చెల్లించడం పౌరుల విధి

విజయవాడ మునిసిపల్ చైర్మన్ డా॥ దక్షిణామూర్తి విజ్ఞప్తి

విజయవాడ, సెప్టెం 23

"పుర పరిపాలనలో అధికారులకు తోడ్పడుతూ, పన్నులు సక్రమంగా చెల్లించడం పౌరుల విధి" అని విజయవాడ మునిసిపల్ చెయిర్మన్ డాక్టర్ కె. దక్షిణామూర్తి శుక్రవారంనాడు ఇక్కడ దివ్యజ్ఞాన సమాజ భవనంలో విజయవాడ పత్రికా సంపాదకుల సంఘం ఆధ్వర్యాన జరిగినసభలో ప్రసంగిస్తూ అన్నారు.

ప్రారంభంలో పత్రికా సంపాదకుల సంఘం అధ్యక్షులు శ్రీ తుర్లపాటి వెంకట కుటుంబరావుగారు ఉపన్యసిస్తూ, పట్టణాన్ని ఎదుర్కొంటున్న సమస్యలను ఆయా అధికారుల, ప్రజాప్రతినిధుల దృష్టికి తీసుకురావడానికి ఇలాంటి సభలను తరచుగా ఏర్పాటు చేయడం విజయవాడ పత్రికా సంపాదకులసంఘం వుద్దేశ్యమని, త్వరలో ఇలాంటి సమావేశాలు మరికొన్ని ఏర్పాటు చేయడం జరుగుతుందని వివరించారు.

ఈ సభలో విజయవాడ పత్రికా సంపాదకుల సంఘం కార్యదర్శి శ్రీ జి విశ్వనాథం గారి అభినందనాలతో సభ ముగిసింది. సభారంభంలో వేంచి విందు తిరిగినది.

వ్యభిచారానికి దింపప్రయత్నించినందుకు కఠినశిక్ష

హైదరాబాద్, సెప్టెంబర్ 23

సాల్మాలి అను స్త్రీ 14 సంవత్సరాల బాలికను సినిమాకు తీసుకొని వెళ్ళి వెనంతో ఒక వ్యభిచార గృహానికి తీసుకొనివెళ్ళి పడుపు వృత్తిలోనికి దింపబలవంతం చేసినందుకుగాను అడిషనల్ సెషన్స్ జడ్జి నందగిరి వెంకటరావుగారు అయిదు సంవత్సరాల కఠిన శిక్షను రు. 200 జరిమానాను విధించారు.

వ్యవసాయ మంత్రి శ్రీ సి. తిమ్మారెడ్డి 24 వ తేదీన బయలుదేరి హార్న్‌లే కొండలకు వెళ్తారు. వాయల్పారు, రాయిచోటి, కడప, జమ్మలమడుగు, ప్రొద్దుటూర్లలో పర్యటించి 29 వ తేదీ మధ్యాహ్నం తిరిగి వస్తారు

భూటాన్‌తో స్నేహ సుహృద్భావాలు

ఇండియా లక్ష్యమని భారత ప్రధాని వివరణ

పారో, సెప్టెంబర్ 23

భూటాన్ స్వతంత్రంగా దాని అభివృద్ధి సూత్రాల్ని అది అనుసరించాలనే భారతదేశం ఆకాంక్ష అని ప్రధాని నెహ్రూ ఇక్కడ భూటాన్ ప్రజల ఉద్దేశించి పేర్కొన్నారు.

పురప్రముఖులు పెక్కుమంది పాల్గొని, పట్టణ పారిశుద్ధ్యం, అండర్ గ్రౌండు డ్రెయినేజీ స్కీము, ప్రాథమిక విద్య మున్నగు అనేక విషయాలపై చెయిర్మన్‌కు తమ సూచనలనిచ్చి, ప్రశ్నలు వేసి, ఆయన సమాధానాలుపొందారు. పట్టణంలో తరచుగా జరుగుతున్న "లారీ ప్రమాదాల"ను గురించి తాము పోలీసు అధికారులతో ఉత్తరప్రత్యుత్తరాలు జరుపుతున్నామని చెయిర్మన్ వివరించారు.

విజయవాడ పత్రికా సంపాదకుల సంఘం కార్యదర్శి శ్రీ జి విశ్వనాథం గారి అభినందనాలతో సభ ముగిసింది.

ఇక్కడ బహిరంగ సభలో ప్రసంగిస్తూ భారతదేశం పెద్దది బలవత్తరమైనది భూటాన్ చిన్నగా బ్యాముకావున ఇండియా భూటాన్‌పై ఒత్తిడి తేగలదని కొందరు తలుస్తూ ఉండవచ్చును. అందువల్లనే నేను మాకు అట్టి కాంక్షలేదని మీదేశం అభివృద్ధి పథంలో పురోగమించాలని స్వతంత్రముగా మనగలుగాలని ఆకాంక్షిస్తున్నామని వివరించారు. ప్రధాని నెహ్రూ, ఉభయదేశాలు పరస్పరం స్నేహ సుహృద్భావాల కలిగి ఉండాలని ఒకరికొకరు సాయపడాలని ఇండియా భూటాన్‌ల స్వాతంత్ర్యం పరిరక్షించబడాలని ఉద్ఘాటించారు

ఆబ్కారీ కంట్రాక్టర్ల పనివారి పికెటింగ్

జంటనగరాలలోని కల్లుదుకాణాలలో 19 వ తేదీనుండి జరుగుతున్నవైనం

హైదరాబాద్, సెప్టెంబరు 23

గత వాలుగురోజులుగా జంటనగరాలలోని కల్లుదుకాణాలముందు, హైదరాబాద్ ఎక్సయిజ్ కంట్రాక్టర్ల పనివారల సంఘ నాయకత్వాన జరుగుతున్న పికెటింగును గురించి చర్చించేందుకు ఉభయనగరాల ఎక్సయిజ్ కంట్రాక్టర్లు యీరోజు యిచ్చటసమావేశమయ్యారు.

భారత జాతీయ ట్రేడ్ యూనియన్ కాంగ్రెసుకు అనుబంధించబడిన పనివారలయూనియన్ గత నెల తమ లోక్కెలనుపొందుపరుస్తూ ఒకమెమొరాండంను కంట్రాక్టర్లకునివేదించింది. కాంట్రాక్టరు నిబంధనలు ఖాయంచేయడం; షాప్ ఎంప్లాయీస్ చట్టం ప్రకారం పనివారలకు సెలవు తదితర సౌకర్యాల మంజూరుచేయడం యివి పనివారలలోక్కెలలో ప్రధానమైనవి.

దుకాణాలు వేలం ఒక్క సంవత్సరానికే పరిమితం చేయబడినందున కూలీలను కాంట్రాక్టరు రోజువారీ పద్ధతిపై నియమించడం జరుగుతుందనే కారణాలతో కంట్రాక్టర్లు పనివారికోక్కెలను తిరస్కరించారు.

లేబర్ ఆఫీసరు జరిపిన మధ్యవర్తిత్వం విఫలమైనది.

ఇది యిలావుండగా చిక్కడపల్లి, నల్లగుట్ట, కవాడిగూడా ప్రాంతాలలోని కల్లుదుకాణాలముందుపికెటింగు సాగుతూనేవున్నది ఘర్షణలు జరగకుండాచూచేందుకు అవసరమయిన పోలీసు బందోబస్తుచేయబడింది.

ఈరోజు సమావేశంలో శ్రీయన్. బాల్ రాజ్‌గారికి సంప్రదింపులు జరుపుటకు అధికారంయిస్తూ కంట్రాక్టర్లు నిర్ణయించారు.

హోం మంత్రి శ్రీ కె. వి. రంగారెడ్డి పరిస్థితి నివేదించబడింది.

పికెటింగ్ శాంతియుతంగా జరుగుతోంది.

అన్నిరకముల
బట్టలు
మరియు
స్టేన్‌లెస్ స్టీల్ పాత్రలు
వి. బాలయ్య అండ్ సన్స్
కాచిగూడ రోడ్. హైద్రాబాదు. ఎ.పి.
ఫోన్: 2480

తామర, ఎక్జిమా, గజ్జి, మొదలైన తదితర చర్మ వ్యాధులకు గత 20 ఏండ్ల నుండి ప్రఖ్యాతి గాంచిన అమోఘమైన చికిత్స.
తయారు చేసినది.
జోన్ కెమికల్ కంపెనీ
88 సి. న్యూ ఎగ్జిబిషన్ రోడ్, బొంబాయి-13

ప్రెసిడెంట్
ఫౌన్ టెన్ పెన్



విజయవంతమైన 12 వ వారం
బాంబే ఫిలిమ్స్ వారి
యహూదీ

తా॥ సోహరాబ్ మోడి, నిగార్ దిలీప్‌కుమార్, మీనాకుమారి

నిర్మాత: సావక్ బి. వాచ.
దర్శకత్వం: బిమల్ రాయ్.
సంగీతం: శంకర్ జైకిషన్.

రాయల్
హైదరాబాద్.
చిత్రా
సికింద్రాబాద్.
(శ్రీ సినీ కార్పొరేషన్ సమర్పణ.
(Trupxi)

రక్తము-ధనము

"మన శరీరములో రక్తము ఒకే చోటున గూడుకట్టుకొనినయెడల, శస్త్ర చికిత్స చేయవలసిన పరిస్థితి కలుగును. కనుక రక్తము సతతము శరీర మందంతటను ప్రసరించు చుండవలెను. ఇదే విధముగా ధనము కూడా సమాజములో ప్రవహించు చుండవలెను."

—వినోబా.

గోలకొండ పత్రిక

ఫోన్. నెం. 3280

1958 సెప్టెంబర్ 24
బుధవారము

శాసన సభలలో బాహుబలప్రదర్శనాలు

ఈవారము పత్రికలలో ప్రకటితమైన వార్తల ప్రకారము సిలోన్‌లో పార్లమెంటులో అగ్రహావేశముతో సభ్యులు ముష్టి యుద్ధమునకు దిగినారని తెలియుచున్నది. మరికొన్ని వార్తల ప్రకారము తూర్పు పాకిస్తాన్ శాసన సభలలో ప్రభుత్వ సభ్యులు మరియు ప్రతిపక్ష సభ్యులమధ్య సంఘర్షణ చెలరేగి, శాసన సభాధ్యక్షులకు మరియు మరికొందరు సభ్యులకు గాయాలు తగిలినట్లు తెలియుచున్నది. ఈమధ్య మన దేశములోని శాసనసభలలో కూడ తొందరపాటుతో గూడిన ఆగ్రహావేశాలు ప్రదర్శింప బడినట్లు ప్రకటితమైన వార్తలు కొన్ని యీ సందర్భమున మాకు జ్ఞప్తికి వచ్చుచున్నవి. శాసన సభ్యులలో హింసాత్మకమైన సంఘర్షణలు యేదేశములో జరిగినప్పటికిని అత్యంత శోచనీయములని చెప్పుటలో యే మాత్రమును సందేహములేదు.

శాసనసభలు యుద్ధరంగాలుగా మారుట ప్రజాస్వామికము యొక్క భవిష్యత్తుకు అత్యంత ప్రమాదకరమైన సూచన, దేశమునకు కావలసిన శాసనములను నిర్మాణము చేయు బాధ్యత చాల ఉన్నతమైనది. ఆ బాధ్యతను నిర్వహించుటలో నిగ్రహము, శాంతము, ఓపిక, పరమతసహనము మొదలైన సద్గుణాలు మిక్కిలి అవసరము. ఈ గుణాలు లోపించిన వ్యక్తులు శాసన నిర్మాణ బాధ్యతలకు తగినవారు కారని చెప్పుటలో యే విధమైన అతిశయోక్తియును లేదు. దేశానికి మార్గదర్శకులు కావలసినవ్యక్తులుఉద్రేకపరవశులై పరస్పర ముష్టియుద్ధాలకు దిగుట జాతీయ శీలమునకు అవమానకరమైన లక్షణము.

ఒక జాతియొక్క నాగరికతకు నిగ్రహము మూలకందము. నిగ్రహమును వదలిపెట్టి, తాత్కాలికోద్రేకాలకు లొంగి, వివేకము తప్పినారు, గౌరవ మర్యాదలను నిర్వహించగలుగుట మిక్కిలి అసాధ్యము. శాసన సభలు ఇటువంటి ఆవేశాలకు ఆటపట్టులై బాహుబల ప్రదర్శనాలకు రంగస్థలాలుగా పరిణమించుట అత్యంత దురదృష్టకరమైన సంఘటనలు. ఇటువంటి సంఘటనలను నివారించుట ప్రజా స్వామికముయొక్క భద్రతకు అత్యంత అవసరము.

పరస్పరము అభిప్రాయాలను తెలుసుకొని, దేశ శ్రేయస్సు దృష్ట్యా విభేదాలకు చర్చల ద్వారా, సంప్రదింపుల ద్వారా, సమన్వయము గావించుకొనుట ప్రజాస్వామ్యము యొక్క ప్రత్యేకత. ప్రజాస్వామ్యము చర్చల ద్వారా, సంప్రదింపులద్వారా, అభిప్రాయ భేదాల సమన్వయము ద్వారా పరమత సహిష్ణుత కలిగి నిర్వహించునట్టి విశిష్ట పరిపాలనా పద్ధతి. కావుననే యీ పద్ధతి ఇతర పరిపాలనా పద్ధతులకన్న శ్రేష్ఠమైనదని రాజనీతిజ్ఞుల అభిప్రాయము. ఈ ప్రజా స్వామ్యమునకు మూలకందములైన శాసన సభలలో సభ్యులు అభిప్రాయ భేదాల తీవ్ర వాతావరణమునందు నిగ్రహమును కోలుపోయి, బాహాబాహి యుద్ధాలకు దిగుట క్షంతవ్యము కాజాలదు. శాసన సభలలో ఇటువంటి ప్రదర్శనాలు ప్రజాస్వామ్య పరిపోషణకు వ్యతిరేకమైనవని చెప్పుటలో యెటువంటి సంశయము ఉండజాలదు. ఇటువంటి సంఘర్షణతో గూడిన సంఘటనలు మిక్కిలి అప్రతిష్ఠాకరమైన సంగతులని సిలోన్ డెయిలీన్యూస్ అను పత్రిక వ్యాఖ్యానించియున్నది. ఈ వ్యాఖ్యానము సమంజసమైనది. శాసన సభలలో గ్రుద్దులాటలు, హింసాత్మక ప్రదర్శనాలు, సంఘర్షణలు ప్రజాస్వామ్యమునకు విషము వంటివి.

.....

బియ్యం నిల్వల స్వాధీనానికి ఉత్తర్వు

మిల్లర్ల వ్యతిరేకత, చిల్లర వర్తకుల హర్షం

విజయవాడ, సెప్టెం 23

సుమారు 300 మంది పెద్ద రైస్ మిల్లర్ల వద్దగల బియ్యపు స్టాకులన్నిటినీ కంట్రోలు ధరకు తీసుకోవాలనే భారత ప్రభుత్వ ఆహారశాఖజాయింటు డైరెక్టర్ ఉత్తర్వును కొందరు వ్యతిరేకించారు.

కేరళ తదితర ప్రాంతాలకు ఎగుమతులు పెరిగి తూర్పు, పశ్చిమ గోదావరి జిల్లాలు, కృష్ణా. గుంటూరు జిల్లాలలో ధాన్యం ధరలు పెరిగిపోయిన దృష్ట్యా గత వారంలో యీ ఉత్తర్వు జారీ చేయబడింది.

ఈ ఉత్తర్వువలన ధరలు మరింత పెరగవచ్చునని పేర్కొంటూ ఆ ఉత్తర్వును నిరాకరించాలని మిల్లర్ల సంఘం నిర్ణయించినది.

అయితే యీ ఉత్తర్వు ధరల్ని నిలకడగా ఉంచడానికి దోహదం చేస్తుందని చిల్లర వర్తకులు అన్నారు.

రెండో ప్రణాళికలో 14244 గ్రామాలకు విద్యుచ్ఛక్తి సప్లయి

న్యూఢిల్లీ, సెప్టెం 23

ద్వితీయ పంచవర్ష ప్రణాళికాంతంలోగా యావద్దేశంలోను 14244 గ్రామాలకు విద్యుచ్ఛక్తి సప్లయి చేయబడగలదని రాష్ట్రాలనుండి అందిన సమాచారంవల్ల తెలుస్తున్నది.

వీటిలో 6615 గ్రామాలకు 1956 ఏప్రిల్ 1 నుండి 1958 జూలై 31 లోగా విద్యుచ్ఛక్తి లభింపజేయబడింది 1958–59లో విద్యుచ్ఛక్తి మరో 2812 గ్రామాలకు అందజేస్తారు.

ఈ గ్రామ వైద్యుతీకరణ స్కీము క్రింద అధిక సంఖ్యలో అంటే 5 వేల గ్రామాలు మద్రాసు రాష్ట్రంలో విద్యుచ్ఛక్తిని పొందగలుగుతాయి. పంజాబ్‌లో 2100, కేరళలో 1844 గ్రామాలకు విద్యుత్తు లభిస్తుంది.

శ్రీ వల్లభజోస్యుల సుబ్బారావు అమెరికా ప్రయాణం

వీడ్కోలు సభలో పెద్దల ప్రశంసలు

[స్వ వి]

గుంటూరు, సెప్టెం 23

అమెరికా ప్రభుత్వపుటాహ్వానం మీద అమెరికాకు సాంస్కృతిక యాత్రార్థమై బయలుదేరిపోయిన హిందూ కళాశాల ప్రిన్సిపాల్ శ్రీ వల్లభ జోస్యుల సుబ్బారావును గౌరవించటానికి ఏకాదండయ్య హాలులో యీనెల 22వ వారంలో సభజరిగింది

శ్రీ వి. పున్నయ్యశాస్త్రి స్వాగత వచనాలు పలికారు. దేశరాజు హనుమంతరావు సభాధ్యక్షత వహించారు.

శ్రీ మద్ది సుదర్శనం (ఇండియన్ ఛేంబర్ ఆఫ్ కామర్సు అధ్యక్షులు) మాట్లాడుతూ శ్రీ వి. సుబ్బారావు సాంస్కృతిక రాయబారిగా అమెరికాలో అనేక విశ్వవిద్యాలయాల్లోను, ఇతర సంస్థలలోను ఆంధ్రుల సాంస్కృతికవుౌన్నత్యం మీద ప్రభావంకలిగించే ఉపన్యాసాలు ఇవ్వబోతున్నారని, ఆ సందర్భంలో వారు మన వర్తక వాణిజ్యవ్యవహారాలవిషయంగూర్చిగూడా ప్రసంగించగలరని తాము ఆశిస్తున్నామని అన్నారు.

డాక్టరు డి. జగన్నాథరెడ్డి (మెడికల్ కాలేజి ప్రిన్సిపాల్) ఉపన్యసిస్తూ, శ్రీ వి. సుబ్బారావు భారతదేశంలోని ప్రముఖులైన విద్యావేత్తలలో ఒకరని, ఒక ఆంగ్లంలో నేగాక సంస్కృతాంధ్రాలలో గూడా శ్రీ సుబ్బారావు పాండితీ ప్రతిభలు అనన్యసామాన్యాలనీ అలాంటి వారిని అమెరికావారు డాక్టరేటు బిరుదముతో సత్కరించగలరని తామాశిస్తున్నామని అన్నారు.

పూర్ణమైన ఆరోగ్యంతో శ్రీ వి. సుబ్బారావు అమెరికా పర్యటన ముగించుకొని భారతదేశం తిరిగి రావాలని హిందూ కళాశాల పాస్కూలు కమిటీ అధ్యక్షులు శ్రీ మాధవపెద్ది హనుమంతరావుఅన్నారు.

ఎన్. కాలేజి ప్రిన్సిపాల్ డాక్టరు టి.ఎస్. పాలస్ ప్రసంగిస్తూ భారతదేశ సంస్కృతి నాగరికతలగూర్చి కూలంకషంగా తెలియ జేయటంలో శ్రీ వి. సుబ్బారావు సమర్థులని అన్నారు.

డాక్టరు స్వేల్లీ మాట్లాడుతూ, తాము అటు అమెరికాకు, ఇటు భారతదేశానికి చెందినవారమనీ, అమెరికా ఇండియా దేశాలమధ్య సాన్నిహిత్యాన్ని పెంపొందింప చేయటానికి దోహదం గలిగించే పనులను తాము (అమెరికా దేశీయులు) ఎల్లవుడువర్తిస్తామనీ, ఈనాడు శ్రీ వి. సుబ్బారావును అమెరికా ప్రభుత్వం వారు ఆహ్వానించటం చాలా సముచితం అని అన్నారు.

శ్రీ ఎస్.టి. కాయ్ ప్రసంగిస్తూ శ్రీ వి సుబ్బారావు తమ ఉపన్యాసాల ద్వారా అమెరికను ప్రజలనుఆకర్షించగలరని అన్నారు.

మ్యునిసిపల్ ఛైయిర్మన్ శ్రీ నడింపల్లి లక్ష్మీనరసింహారావు శ్రీ వి. సుబ్బారావును సుఖంగా తిరిగి రావాలని ఆశీర్వదించారు.

శ్రీ సుబ్బయ్య శ్రీ వి. సుబ్బారావు ప్రతిభా విశేషాలను ప్రస్తుతించారు.

అనంతరం శ్రీ వి. సుబ్బారావు ప్రసంగిస్తూ, "అమెరికా ప్రభుత్వం వారు నన్ను ఉపన్యాసాలివ్వమని కోరినపుడువారు భారతదేశంలోని ప్రజాస్వామ్యంగూర్చిగాని, రాజకీయ పార్టీలనుగూర్చిగాని లేక మరి ఏ ఇతర అంశంగూర్చిగాని ఉపన్యసించాలని అడుగుతారని అనుకొన్నాను. కాని అలాంటి వాటిని గూర్చి వారు ఏదీ అడుగలేదు. అది నాకు ఆశ్చర్యం కలిగించింది.

విదేశాలతో వర్తక వాణిజ్యాలు నల్పిన మన పూర్వపుటాంధ్రుల యశోవిశేషాలనుగూర్చి, ఆంధ్ర సంస్కృతిని గూర్చి, హిందూ మతం విశిష్టతను గూర్చి ఉపన్యాసాలివ్వమని నన్నుఅడిగారు. మీ అందరి ఆశీర్వాద బలంవలన, నా కార్యభారాన్ని చక్కగా నిర్వహించగలనని ఆశిస్తున్నాను అన్నారు.

అనంతరం ఇండియన్ ఛేంబర్ ఆఫ్ కామర్స్ కార్యదర్శి శ్రీ పి. మృత్యుంజయరావు వందన సమర్పణతో సభసమాప్తమయింది

సభకు ముందు విందు జరిగింది.

.....

అల్జీరియా ప్రభుత్వానికి నవచైనా పరిగణన

మొదటి అరబేతర రాజ్యం

పెకింగ్, సెప్టెం 23

చైనా ప్రజారిపబ్లిక్ ప్రభుత్వం అల్జీరియా రిపబ్లిక్ ప్రభుత్వాన్ని గుర్తించినట్లు నవచైనా వార్తాసంస్థ ప్రకటించింది.

అల్జీరియా స్వతంత్ర ప్రభుత్వాన్ని గుర్తించిన అరబ్ రాజ్యాలుకాకుండా ఉన్న ఇతర రాజ్యం ఇప్పటికి చైనా ఒక్కటే.

చైనాప్రతినిధ్యం: యూనోలో తర్జనభర్జన

న్యూయార్కు, సెప్టెంబరు 23

ఫార్మోజా జలసంధి ప్రాంతంలో సంఘటనల దృష్ట్యా ఐక్యరాజ్యసమితిలో ప్రజాచైనా సభ్యత్వాన్ని గురించిన అంశాన్ని అజెండాలో చేర్చాలా లేదా అన్న విషయంమీద అనుకున్న రీతిగానే తర్జన భర్జనలు జరిగి నిన్న అనిర్ణీతంగా వదిలి వేయబడింది. అజెండాలో 72 అంశాలను నిన్న నిర్ణయించారు కూడా.

అజెండాలో ప్రజాచైనా ప్రతినిధ్య సమస్యను చేర్చడం అత్యవసరమనీ యీ ప్రాతినిధ్యం ప్రపంచశాంతి సాధనదృష్ట్యా అవశ్యకమనీ భారత రక్షణమంత్రి శ్రీ వి. కె. కృష్ణమీనన్ నిన్న చర్చను ప్రారంభిస్తూ వాదించారు.

ఉత్తరదక్షిణ ధ్రువాల్లాగా లేచి వాదనను ప్రతిపాదిస్తూ రష్యా విదేశాంగమంత్రి అంద్రీగ్రోమికో, అమెరికా ప్రతినిధి హెన్రీ కాబట్ లాడ్జులు పరస్పరం దూషించుకొన్నారు. గ్రోమికో దూరప్రాచ్య రంగంలో అమెరికా దురాక్రమణ జరిపిందనీ నిప్పుతో చెల్లాటలాడుతున్నదనీ అన్నాడు. దురాక్రమణ చారులు చైనాప్రాంతాన్ని వదిలి ఇల్లుచేరుకోవలసిందిగా గ్రోమికో కోరాడు. చైనామీద తీరదీవులమీద తాము జరుపుతున్న దురాక్రమణను గురించి తేలికగా ఆలోచించుకోవద్దని అమెరికాను హెచ్చరిస్తూ గ్రోమికో ఇండియా ప్రతిపాదనను అజెండాలో చేర్చాలన్నాడు.

అమెరికా ప్రతినిధి లాడ్జు మాట్లాడుతూ, చైనా ప్రాతినిధ్య సమస్యను యిప్పుడేమాత్రం చర్చించినప్పటికీ ప్రస్తుత దూరప్రాచ్యపరిస్థితి మరింత తీవ్రతరం కావడం తప్పవేరు ఫలితం ఉండదన్నాడు. గ్రోమికో ఆరోపణలను తూర్పారబట్టుతూ లాడ్జు అసలు చైనాయే ఏనాటికీ తన క్రింద లేని దీవులమీద దురాక్రమణ జరుపుతున్నట్లు ప్రత్యారోపణ చేశారు. అమెరికామీద ఆరోపణలు చేయడానికి శక్తియుక్తులు వినియోగించే బదులు చైనాప్రభుత్వాన్ని యుద్ధప్రయత్నాల నుండి బలప్రయోగాలనుండి విరమించాల్సిందిగా పరపతి ఉపయోగించాలని గ్రోమికోకు హెన్రీ కాబట్ లాడ్జు హితవు గరిపాడు.

ఈ ప్రతిపాదనపైన నిన్నటి సమావేశములో మొత్తం 14 రాజ్యాల ప్రతినిధులు ఉపన్యసించారు వాటిలో 10 రాజ్యాలవారు-ఇండియా, రష్యా, బల్గేరియా, స్వీడన్, ఫిన్‌లాండ్, చెకోస్లొవేకియా, అల్బేనియా,ఆఫ్‌గనిస్థాన్, ఇండోనీషియా, ఐర్లాండులు- చైనా ప్రాతినిధ్య సమస్యకు అనుకూలంగాను, అమెరికా, చైనా, బ్రిటన్, కెనడాలు వ్యతిరేకంగాను కూడ చర్చలో పాల్గొన్నారు.

ఖమ్మం మున్సిపల్ అధ్యక్షుని తొలగింపు

అవిశ్వాస తీర్మానం ఆమోదం

ఖమ్మం, సెప్టెం 23

ఖమ్మం మునిసిపల్ అధ్యక్షుడు శ్రీ పి. లక్ష్మీనరసయ్య క్రమ్యూనిస్టుపై నిన్న అవిశ్వాస తీర్మానం ఆమోదించబడింది. ఆతీర్మానానికి అనుకూలంగా 16, వ్యతిరేకంగా 7 ఓట్లు వచ్చినవి. మునిసిపల్ సభ్యులంతా ఓటింగ్‌లోపాల్గొన్నారు

కాంగ్రెసుపార్టీ ప్రతిపాదించిన ఈ తీర్మానాన్ని ప్రజాసోషలిస్టు పార్టీ బలపరిచింది.

మునిసిపాలిటీలో కమ్యూనిస్టు పార్టీబలం 7 మాత్రమే.

ఖమ్మం డిప్యూటీ కలక్టర్ శ్రీ ఉమాపతిరావు సమావేశానికి అధ్యక్షత వహించాడు. శ్రీ కోనా వెంకట్రాభి రామయ్య ప్రతిపాదించిన ఈ తీర్మానాన్ని శ్రీ గొల్లకేశవరావు బలపరిచారు.

కమిటీ తీర్మానాన్ని నిర్లక్ష్యంచేస్తూ అధ్యక్షుడు ప్రజాస్వామ్య వ్యతిరేకంగా, అక్రమంగా ప్రవర్తించినట్లు ఆ తీర్మానంలో ఆరోపించబడింది.

జంటనగరాల్లో టాక్సీడ్రయివర్ల సమ్మె

హైదరాబాద్, సెప్టెంబర్ 23

నిన్న ఉభయనగరాల్లో ఉన్న 175 టాక్సీడ్రయివర్లు సమ్మెచేశారు. ప్రయివేటు టాక్సీలను నిరోధించాలనీ వేరే పన్ను లేకుండా రాష్ట్రమంతటా టాక్సీలను తిరుగనివ్వాలనీయీటాక్సీడ్రయివర్లు కోరుతున్నారు.

ఈసందర్భంగా దాదాపు వంద టాక్సీలు ఒకఊరేగింపు జరిపాయి.

టాక్సీడ్రయివర్ల ప్రతినిధివర్గంఒకటి హోంమంత్రి శ్రీ కొండా వెంకటరంగారెడ్డి, ఐజి పి. శ్రీ ఎ.కె.నంబియార్, పోలీస్ కమిషనర్ శ్రీవిజయరంగంనాయుడులను కలసి తమకష్టనష్టాలను వివరించారు.

ద్వితీయ ప్రణాళిక

నిరుత్సాహపడవలసిన అవసరమేమీలేదని లోకసభలో పంత్ వివరణ

న్యూఢిల్లీ, సెప్టెం 22

హోంమంత్రి పండిట్ పంత్, ప్లానింగ్ మంత్రి శ్రీ గుల్జారీలాల్ నందా నేడు లోకసభలో ప్లానింగ్ కమిషన్‌ను గట్టిగా సమర్థించారు.

లోకసభలో ద్వితీయ పంచవర్ష ప్రణాళికపై జరిగిన 14 గంటల చర్చలో జోక్యం కలిగించుకొంటూ హోంమంత్రి శ్రీ పంత్ సభలోని అన్ని పార్టీలూ యిది జాతీయ ప్రణాళిక అని అంగీకరించాయనీ, అందువలన దానిలోని మంచిచెడ్డల్ని పంచుకోవాలనీ అన్నారు.

ద్వితీయ ప్రణాళికలో పబ్లిక్ రంగంలోని ఖర్చు అంచనా 4,500 కోట్లనిమరో రు. 150 కోట్లు అవసరమనే భావం ఉన్నదనీ శ్రీ గుల్జారీలాల్ నందా అన్నారు. అదనపు ఆదాయం లభ్యమైనప్పుడే ఈ అదనపు ఖర్చు పెట్టబడుతుంది. ప్లానింగ్ కమిషన్ ప్రస్తుతం రాష్ట్రాల ముఖ్యమంత్రులు, ఆర్థిక మంత్రులతో జరుపుతున్న చర్చలు ముగిసిన తరువాత అదనపు సమాజ సంపదల్ని గురించిన వాస్తవ పరిస్థితి తెలుస్తుందని ఆయనన్నారు.

ప్రభుత్వం చాల మొత్తాన్ని అప్పు చేయడానికి మార్కెటులో అనుకూల పరిస్థితులున్నవని పండిట్ పంత్ అన్నారు. అందువలన నిరుత్సాహపడవసరం లేదన్నారు. ఈ ప్రణాళికలో వ్యవసాయానికే ఎక్కువ ప్రాధాన్యం ఉన్నదని ఆయనన్నారు.

యు.పి.లో ధాన్యాల ధరలు తగ్గాయి

లోకసభలో శ్రీ శైన్ ప్రకటన

న్యూఢిల్లీ, సెప్టెంబరు 23

ఉత్తరప్రదేశ్‌లో ఆహార ధాన్యాల ధరలు మామూలుగా తగ్గిపోయాయని నేడులోకసభలోఆహారమంత్రిశ్రీఎ.పి. శైన్ తెలిపారు గోధుమలధర మణుగుకు రెండు రూపాయలు బియ్యంధర ఆరునుండి 8 రూపాయలవరకు తగ్గిందనీ కొన్నిచోట్ల మణుగుకు నాలుగు రూపాయలు ధర తగ్గించి బియ్యం అమ్ముతున్నారనీ ముతక ధాన్యాల ధరలుకూడా తగ్గాయనీ శ్రీశైన్ చెప్పిందారు.

శ్రీఎస్ ఎం. బెనర్జీ ప్రశ్నకు శ్రీ శైన్ జవాబిస్తూ సెప్టెంబరు నెలలో ఉత్తరప్రదేశ్‌కు కేంద్రప్రభుత్వం 85 వేల టన్నుల ధాన్యాలు సప్లయి చేస్తున్నదన్నారు. అక్టోబరు సప్లయిని గురించి ఇంకా తేల్చలేదట.

గోధుమలనుపంజాబ్ నుండియు.పి కి దిగుమతి చేసుకోడాన్ని నిషేధిస్తూ పర్మిట్లు చేయబడిన జోనల్ పద్ధతిని రద్దుపరచాలన్న అభ్యర్థన ఆమోదింపబడదని కూడా ఆయన అన్నారు.

యు.పి. లో గోధుమ విత్తనాలు లభించడం లేదు కాబట్టి గోధుమ విత్తనాల సప్లయికై యు.పి, పంజాబుల మధ్యపత్రవ్యవహారాలుజరుగుతున్నట్లు కూడాఆయన అన్నారు.

భార్యహత్య, తర్వాత ఆత్మహత్య

శ్రీకాకుళం, సెప్టెం 23

సెప్టెంబర్ 18వ తేదీన యిక్కడ జరిగిన హత్య, ఆత్మహత్యలకు సంబంధించిన వార్త ఒకటి ఇప్పుడు చేరింది. చేకి సంజీవరావు (85) అనేవ్యక్తి తన భార్య సుగుణ (80)ని కత్తితో పొడిచి చంపి అదే కత్తితో తానూ పొడుచుకొని చనిపోయాడట. ఆ దంపతులు మృతదేహాలు రక్తప్రవాహంలో మరువాడు ఉదయం కనిపించినవి.

వారికి నాలుగు, రెండేళ్ళవయస్సుగల ఇద్దరు పిల్లలున్నారు. పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు.

ఎం.ఎల్.ఏ.క్వార్టర్స్‌లో శిశువుమృతదేహం

ప్రసవించినతరువాత చంపబడినట్లు డాక్టర్ సర్టిఫికెట్

హైదరాబాద్, సెప్టెంబరు 23

ఎం.ఎల్.ఏ. క్వార్టర్స్‌లో శిశువు మృతదేహంపడి ఉండడాన్ని గురించిన వార్తకు సంబంధించిన మరికొన్నివివరాలు నేడు తెలియవచ్చినవి. [కొన్ని వివరాలు నిన్నటి పత్రికలోనే యివ్వబడినవి]

శ్రీ బొమ్మకంటి సత్యనారాయణరావు గదికి ఎదురుగా ఆశిశువు మృతదేహంపడిఉండగా పోలీసులువచ్చి ఆ మృతశిశువును పాతిపెట్టడానికి తీసుకొనివచ్చిన క్వార్టర్స్ సేవకుని కబ్జాలో తీసుకొన్నారు. ప్రసవించిన తరువాత ఆశిశువు చంపబడిందని శవపరీక్షచేసిన డాక్టర్ పేర్కొన్నారు. ఆస్త్రీ కొంతడబ్బుయిచ్చి తెల్లవారకముందే ఆశిశువును ఎక్కడైనాపాతిపెట్టిరావలసిందిగా ఆసేవకుని నియోగించినట్లు చెప్పబడుతున్నది. ఆస్త్రీ ఎవరైనదీ యింకా తెలియలేదు. దర్యాప్తుజరుగుతున్నది.

బలవర్ధకమైన ఆహార పదార్థం

శ్రీ బాలు వివరణ,

హైదరాబాద్, సెప్టెం 23

మల్టీపర్పస్ ఆహారప్రాజెక్టుస్పెషల్ ఆఫీసర్ అయిన శ్రీ వి. బాలు గారి వల హైదరాబాద్ రోటరీక్లబ్ సమావేశంలో ప్రసంగిస్తూ దేశ ప్రజలకు తగుపోషక ఆహార పదార్థాలు లభించడము లేదని యిటీవల జరిపిన సర్వేవలన తేలిందన్నారు. అందువల్ల తేలికగా లభించే ముడిపదార్థాలనుండి తయారయ్యే బలమయిన ఆహారపదార్థాల అవసరం చాల ఉందన్నారు.

మైసూరు టెక్నాలజికల్ పరిశోధనా సంస్థ తయారుచేస్తున్న మల్టిపర్పస్ ఆహారం చాల బలవర్ధకమైనదని ఆయనన్నారు.

వ్యాపారుల రెండు అకౌంటు పుస్తకాలు

ముఖ్యమంత్రి వెలిబుచ్చిన అభిప్రాయంపట్ల ఆందోళన

హైదరాబాద్, సెప్టెం 23

వ్యాపారులు రెండుఅకౌంటుపుస్తకాలను నిర్వహిస్తుంటారని ముఖ్యమంత్రి వెలిబుచ్చిన అభిప్రాయంపట్ల ఆస్త్రాయి మరియు వృత్తిపన్నునిరసన కమిటీ తీవ్ర ఆందోళనను వెలిబుచ్చుతూ ఒకతీర్మానం చేసింది.

ముఖ్యమంత్రి, హోంమంత్రి వ్యాపారులపై చేసిన ఆరోపణలు సరియైనవి కావని పేర్కొంటూ వాటికితమ నిరసనను తెలుపుతూ కమిటీ తీర్మానించింది.

భూదానంగాజూన్‌వరకు 44 లక్షల పైచిలుకు ఎకరాలు లభ్యం

సోన్‌గఢ్, సెప్టెం 23

మొత్తం భారతదేశం అంతటినుండి జూన్ వెలాఖరుకు అందినలెక్కలుబట్టి ఆచార్యవినోబాభావేకు భూదానంగా 4424259 ఎకరాలు లభించాయి. వీటిలో 764082 ఎకరాలు భూములేని వారికి పంచిపెట్ట బడ్డాయి.

ఈ వివరాలను వినోబాభావిరప్రచారక్ అందజేశారు.

రష్యన్ భాషలో పంచతంత్రం ముద్రణ

న్యూఢిల్లీ, సెప్టెం 23

రష్యా శాస్త్రియ పరిషత్తువారు మొట్టమొదటి సారిగా పూర్తి పంచతంత్ర గ్రంథాన్ని రష్యన్ భాషలోకి తర్జుమాచేసి ప్రచురించారు. ముందు కొంతభాగం మాత్రమే వ్రాయబడి ఉంది.

రెండు నిముషాలు శాసన సభకు ప్రతిపక్ష సభ్యుని అధ్యక్షత

శాసన సభా చరిత్రలో అపూర్వ ఘట్టం

బొంబాయి, సెప్టెం 23

బొంబాయి శాసన సభలో యీ ఉదయం ప్రతిపక్ష సభ్యుడొకడు సభాధ్యక్షత వహించి కార్యక్రమాన్ని నిర్వహించాల్సిందిగా అభ్యర్థించడంతో శాసన సభా చరిత్రలో నూతన ఘట్టం ఆవిష్కరింపబడింది.

ఈ ఉదయం బొంబాయి శాసన సభ 8 గంటలకు సమావేశమైంది. ఆవారోగ్యంగా ఉన్నందున స్పీకర్ శ్రీ ఎస్. ఎన్. శీలం హాజరు కాజాలకపోయారు. డిప్యూటీ స్పీకర్ శ్రీ దీన్‌దయాల్ గుప్త కూడా ఐదు నిముషాలు ఆలస్యంగా వచ్చారు.

సభాధ్యక్షత వహించవలసిన వారి జాబితా కూడా ఉంది. అందు నల్గురు సభ్యులున్నారు. మొదటి ఇద్దరూ కాంగ్రెసువారు వారు శ్రీ మాన్‌సింగ్‌జీ భాసాహెబ్, టి. ఎస్. ధారియాలు, వారిద్దరూ కూడా అప్పుడు హాజరుగాలేరు. ఇక అప్పుడు మహాగుజరాత్ జనతా పరిషత్‌కు చెందిన శ్రీ మఫత్‌లాల్ పటేల్‌ను స్పీకర్ కత్యకుచెళ్ళి అక్కడినుండి లాంఛనలతో వచ్చి గద్దెఎక్కవలసిందిగా అభ్యర్థించడం జరిగింది.

రాజ లాంఛనాలతో వేత్రధారి ముందు నడువగా స్పీకర్ కత్యనుండి వచ్చి శ్రీ పటేల్ గద్దె నెక్కారు అధ్యక్ష వర్గంలో శ్రీ పటేల్‌కన్న ప్రాధాన్య స్థాయిలో ఉన్న శ్రీ ధారియా ఈలోగా సభకు వచ్చారు. శ్రీ ధారియా వచ్చి అధ్యక్ష స్థానం ఆక్రమించబోయేలోగానే డిప్యూటీ స్పీకర్ శ్రీ గుప్తా రావడంతో అధ్యక్ష స్థానాన్ని ఆయనే ఎక్కారు.

ప్రతిపక్ష సభ్యుడు రెండు నిముషాలు మాత్రమే అధ్యక్షత వహించారు. (యు. పి. ఐ.)

యూనో అజెండాలో అల్జీరియా సమస్య

ఐక్యరాజ్య సమితి, సెప్టెం 23

ఐక్యరాజ్య సమితి జనరల్ అసెంబ్లీ నిన్న అజెండాలో అల్జీరియా సమస్యను చేర్చింది. సౌరధ్య సంఘం ప్రతిపాదనపై చర్చలేకుండానే యీ విషయం ఆమోదింపబడింది.

నిరాయుధీకరణ, అణ్వస్త్రప్రయోగాలు, అంతరిక్ష శాంతియుత ప్రయోజనాలు మున్నగు అంశాలుకూడా అజెండాలో చేర్చబడ్డాయి.

రేడియో

హైద్రాబాద్ - ఎ

గురువారం, సెప్టెంబర్ 25

405.4 మీ (740 కిలోసై)

ఉ॥ 6-50 సుప్రభాత్ (రి), కార్యక్రమ వివరణ, 7-00 తె-వా, 7-15 నోరినాగభూషణం: వయొలిన్ 8-00 ఆం-వా, 8-15 హిం-వా, 8-30 హిందూస్థానీ సంగీత పాఠము, 8-45 కార్యక్రమ వివరణ (ఉర్దూ) ప్రాదేశిక్ సుగమ్‌సంగీత్ (రి), 9-00ప్రసార సమాప్తి.

మ॥ 12-30 ఖయాల్ (రి). 1-00 మహిళామండలి (మద్రాసునుండిరిలే) 1-30 వాద్య గోష్ఠి. 1-50 తె-వా, 2-00 నాదస్వరం (రి), 2-10 ఉ-వా, 2-20 ఉన్నత పాఠశాల విద్యార్థులకు ప్రశ్నావళి, ఎలాచదవాలి; ఆదిపర్వం నుండి పద్య పఠనము, 2-50 విరామ సంగీతము (రి), 3-00 మాధ్యమిక పాఠశాల విద్యార్థులకు (విజయవాడ నుండి రిలే), 3-30 కానూన్ వాద్యం: నిలయ విద్యాంసుడు, 3-45 పాఠశాలలకు [ఉర్దూ], 4-15 వాతావరణ సూచన, ప్రసార సమాప్తి.

సా॥ 6-00 స్థానిక ప్రకటనలు, 6-05 ప్రాంతీయ వార్తలు, 6-15 గ్రామసీమ, విశేషాలేమిటి? పరమపావన వెంకటాద్రిస్వామి కీర్తన వ్యవసాయగోష్ఠి; కోళ్ళ పరిశ్రమ-పరిచయ ప్రసంగము కె-కృష్ణమూర్తి "వార్తావాహిని" ప్రకటనలు, ధరలు, వాతావరణము, 7-00తె-వా, 7-15 గ్రామసీమ రాష్ట్రపరిపాలనా విషయములు: చేనేతపరిశ్రమ -అవసరములు, సమస్యలు చర్చ. 7-30 ఆంధ్రప్రదేశ్‌లోని హరిజన సంక్షేమసంస్థలు ప్రసంగము వి- కూర్మయ్య. 7-40 విరామ సంగీతము. 7-45 రాగం,తానం,పల్లవి 8-30 రేడియో న్యూస్ రీల్, 8-30 ఆంధ్రదేశపు జానపద గీతాలు, 8-55 విరామసంగీతము (రి) 9-00 ఆం-వా. 9-15 ఉ-వా, 9-30 నోరి నాగ భూషణము: వయొలిన్, 10-00 మాధవరావు పోష్‌దార్: హిందూస్థానీగాత్ర సంగీతము, 10-30వాతావరణసూచన ప్రసార సమాప్తి.

హైదరాబాదు- బి.

42.02 మీ (7140 కిలోసై)

ఉ॥ 6-50 హైద్రాబాదు- ఎ వలె, 8-15 గాత్రసంగీతము; నిలయవిద్వాంసుడు, 8-30 హైద్రాబాద్ ఎ వలె, 9-00 ప్రసార సమాప్తి.

30.86 మీ (9720 కిలోసై)

మ॥ 12-30 హైద్రాబాదు-ఎ వలె, 2-00 వీణ:నిలయవిద్వాంసుడు,2-20 హైద్రాబాద్ ఎ వలె 3 45 ప్రకటింప బడును, 4-15 వాతావరణ సూచన, ప్రసార సమాప్తి.

60.14 మీ (4988 కిలోసై)

సా॥ 6-00 హైద్రాబాదు- ఎ వలె 9-15 నాదస్వరం (రి). 9-30 హైద్రాబాద్ - ఎ వలె. 10-30 వాతావరణ సూచన, ప్రసార సమాప్తి.

ప్రభుత్వోపాధ్యాయ సంఘం

ఎన్నికల ఫలితాల ప్రకటన

హైద్రాబాదు, సెప్టెం 23

ప్రభుత్వోపాధ్యాయ సంఘ ఎన్నికల అధికారి శ్రీ ఎ.ఎస్. రావు ఇట్లు ప్రకటించుచున్నారు:

ఈనెల 20వ తేదీనాడు సాయంత్రం ఓట్లు లెక్కింపు తర్వాత దిగువ పేర్కొనినవారు ఎన్నుకోబడినారు:

రాష్ట్ర ప్రచార కార్యదర్శులు: వి. సుబ్బారావు (వరంగల్లు), జి. రాములు (హైద్రాబాదు), జి యన్. దేశికాచారి (నిజామాబాదు). రాష్ట్ర సంయుక్త కార్యదర్శులు: వామన్ రావు (హైద్రాబాదు), ఎ. లక్ష్మి రావు (హైద్రాబాదు), కరీంనగరం జిల్లా-కార్యదర్శి: శ్రీ వి కృష్ణమాచారి, హైద్రాబాదునగరం-సంయుక్త కార్యదర్శి: శ్రీయం. నరసింహం, కోశాధికారి: శ్రీ శ్యామ్ సుందర్ జ్యోషి, మెదక్ జిల్లా - అధ్యక్షుడు: శ్రీ ఎ.వి బాలరెడ్డి, నల్లగొండజిల్లా-సంయుక్త కార్యదర్శి: శ్రీ యన్. శంకరయ్య.

రాష్ట్ర జిల్లా కార్యవర్గాల ఎన్నికలు ఒకేసారి పోస్టల్ బ్యాలట్ ద్వారా జరిగినవి. హైద్రాబాదు నగరంలో మాత్రం వ్యక్తిగత ఓటింగు విధానంపై ఎన్నికలు జరిగినవి.

విజయవాడ

357.1 మీటర్లు (840 కిలోసై)

ఉ॥ 6-30 శుభోదయం, 6-35 ప్రసార తరంగిణి, 6-40 భక్తిరంజని: గోవిందాష్టకం, 7-00 తె-వా, 7-15 హైద్రాబాద్ నుండి రిలే, 7-45సంగీత శిక్షణ, 8-00 ఆం-వా, 8-15హిం-వా 8-30 ప్రసార సమాప్తి.

మ॥ 1-00 మద్రాసు నుండి రిలే, 1-30 డి.కె. పట్టమ్మాళ్ (రి), 1-40 హిం.వా, 1-50తె వా, 2-00 వయొలిన్: నిలయ విద్వాంసుడు 2-20 హైద్రాబాద్ నుండిరిలే, 2-50 వయొలిన్:నిలయవిద్వాంసుడు,3-00మాధ్యమిక పాఠశాల విద్యార్థులకు హిందూదేశమునుపాలించిన ప్రముఖులుప్రసంగము వి.ఎల్. నరసింహం; సంస్కృత పాఠము, 3-30 వాతావరణ సూచన, ప్రసార సమాప్తి.

సా॥ 6-00 స్థానిక ప్రకటనలు, 6-05 ప్రాంతీయ వార్తలు, 6- 15 గ్రామస్థుల కార్యక్రమము, 7-00 తె-వా, 7-15 గ్రామస్థుల కార్యక్రమం 7-30 హైద్రాబాద్ నుండి రిలే, 7-45 రాగం,తానం,పల్లవి పరూర్ సుందరం అయ్యర్: వయొలిన్,ఎం ఎస్ గోపాలకృష్ణన్: వయొలిన్, (మద్రాసునుండి రిలే), 8-30 రేడియో నూన్ రీల్, 8-40 హైద్రాబాద్ నుండి రిలే, 8 55 విరామసంగీతము (రి), 9-00 ఆం-వా 9-15 సుగమ్ సంగీత్ (ఎ-రి), 9-30 కె- కణ్ణన్: వేణువు, అన్నవరపురామస్వామి: వయొలిన్, క్రొవ్విడి హనుమంతరావు: మృదంగం, అన్నవరపు గోపాలం:ఘటం, 10-30 వాతావరణ సూచన, ప్రసార సమాప్తి.

వార్తా పత్రికల ముద్రణ

కొత్తరకం ప్లాస్టిక్ ప్లేట్ల వాడకం

విల్మింగ్టన్ (డెలవేర్). సెప్టెం 23

వార్తా పత్రికలు, ఇతర పత్రాలు వగైరా ముద్రించటానికి లోహంతో తయారుచేసిన ముద్రణా ఫలకం (ప్రింటింగ్ ప్లేటు)ఉపయోగిస్తున్నారు. దానికి బదులుగా ప్లాస్టిక్‌తో తయారు చేసిన సరికొత్త తరహా ఫలకాన్ని ఇ. ఐ. డుపాంట్ డి నెమర్స్ కంపెనీకి చెందినశాస్త్రవేత్తలు తయారుచేశారు. ముద్రణ విధానంలో ఇది విప్లవాత్మకమైనది. దీనివల్ల వార్తా పత్రికలు చౌకగానూ త్వరగానూ ముద్రించటానికి వీలవుతుంది.

అమెరికాలో,అనేక ముద్రణాలయాలలోనూ, వార్తా పత్రికా కార్యాలయాలలోనూ ఈ ప్లాస్టిక్ ప్లేటును ప్రయోగ పూర్వకంగా ఉపయోగించి చూస్తున్నారు. 1960 వ సంవత్సరాంతం వరకు వాటిని భారీ ఎత్తున తయారు చేయకుండా ఆగి చూడాలనుకుంటున్నారు.

ముద్రణలో కావలసిన పని దాని వల్ల చాల త్వరగా పూర్తి అవుతుంది. అంటే ఎంతో కాలం కలిసి వస్తుంది; అచ్చయిన అక్షరాలు చదవటం చాల తేలికవుతుంది; వివిధ రంగాల ముద్రణలో అవసరమైన పనులలో ఒకటి రెండు తగ్గిపోతవి; లోహ ఫలకం కంటే ఇది ఎక్కువ కాలం మన్నుతుంది.

డూపాంట్ ప్లేటు తయారు చేయటానికి లోహపు అక్షరాలు పైపులు ఉపయోగించరు. అందుకు బదులుగా ఫొటోగ్రాఫిక్ ఫిల్ముమీద ఛాయల (ఇంప్రెషన్స్)ను ప్లాస్టిక్ ప్లేటుమీదికి ఎక్కిస్తారు. ఈ ఫలకం కొన్ని నిమిషాలలోనే ముద్రణకు సిద్ధం అవుతుంది.

మొదటి రోజులలో లోహ ఫలకం కంటే దీనికి కొంచెం ఎక్కువ ఖర్చు అవుతుంది. కాని ముద్రణ పరిశ్రమలో దీని వాడకంఅధికమైనప్పుడు, వ్యయం తగ్గవచ్చునని అంటున్నారు.

పూర్తి పేజీ వార్తా పత్రిక ప్రకటనలకు సాధారణంగా ఆ ప్లేట్లను ఉపయోగించవచ్చని డూపాంట్ తాలూకు ఫొటో ప్రొడక్ట్సు శాఖకు చెందిన డాక్టర్ డబ్ల్యు. హెచ్. విస్టన్ అన్నారు, వార్తా పత్రికలను నేరుగా ముద్రించే పరిస్థితులకు కూడా ఈ ఫలకం తట్టుకోగలదని ప్రాథమిక పరీక్షలవలన తేలింది.

వ్రాసిన అక్షరాలను తిరిగి ముద్రించటానికి ఫొటోగ్రఫీ ఉపయోగించటం కొత్త విషయమేమీ కాదు ఈవిధానం గురించి నూరు సంవత్సరాలకుముందు నుంచే ప్రయత్నం జరిగింది. రెండవ ప్రపంచ యుద్ధం ముగిసేవరకు దాని విషయమై ప్రమత్తత చూపించారు. అటు పిమ్మట అమెరికాలో ఐరోపాలోనూ ఇరవై కంపెనీలవరకు లోహ అక్షరాలకంటే ఫిల్ముమీద ప్రతు (కాపీలు తయారుచేసే అనేక రకాల యంత్రాలు కనిపెట్టసాగారు.

పైపులైటరు లాగానే ఫొటో పైపును కూడా యంత్రాల పైకి ఎక్కిస్తారు.

లోహపైపులనుపయోగించిన దానికంటే, ఫిల్ములను ఉపయోగించినపుడు నాణ్యమైన కాపీలు వచ్చినవని ముద్రణ నిపుణులుకొందరు అన్నారు.

ఇటీవల వరకూ ముద్రణలో ఫొటోగ్రాఫి ఉపయోగించటానికి మూడు ఇబ్బందులు వచ్చినవి. ప్రత్యేక పైపులు ఉపయోగించినప్పుడు అది అన్నిటికీ తట్టుకోలేకపోవటం; తప్పులు ఎక్కువగా దిద్దటానికి వీలు లేకపోవటం. ఈ అడ్డంకుల నన్నింటికి విరుగుదులు కనిపెడుతున్నారు.

ఫిల్ము ఉపయోగించి కొన్ని తరహాల ముద్రణలు చేయటంలో పెద్ద అవరోధం వానికయ్యే ఖర్చు. లోహాల్లాగ ఫిల్మును తిరిగి ఉపయోగించటానికి వీలులేదు. అవసరమైన ఫిల్ము చౌకగా తయారుచేసే మార్గాలు అన్వేషించ వీలవుతుందని ఫొటో పైపు సెట్టింగ్ పద్ధతి కనిపెట్టిన వారంతా ఆశిస్తున్నారు.

తత్ఫలితంగా, ఫొటో పైపు డూపాంట్ ప్లాస్టిక్ ప్లేటూ సమన్వయపరచి ముద్రణ పద్ధతులలో బ్రహ్మాండమైన మార్పు తీసుకురావచ్చునని ముద్రణ పారిశ్రామిక వేత్తలు ఆశాభావం వ్యక్తపరిచారు



బెంగుళూరు శిక్షణా కేంద్రాన్ని ముఖ్యమంత్రి జత్తి సందర్శించినప్పుడు, హెలెక్షన్ తీగెలను భద్రంగా ఎట్లా బిగించాలో టి-సి-యమ్ అధ్యాపకుడు మహ్లన్‌బోష్ ప్రత్యక్షంగా బోధిస్తున్న చిత్రం ఇది.

భవిష్యత్తులో రైల్వేలలో ఇతోధిక కృషి

జాతీయ రైల్వే వాడకం దారుల సమితి సమావేశంలో మంత్రి వివరణ

న్యూఢిల్లీ, సెప్టెం 23

న్యూఢిల్లీలో జాతీయ రైల్వే వాడకందార్ల సలహాసమితి ఎనిమిదవసమావేశం యీనెల 19, 20 తేదీల్లో జరిగినప్పుడు రైల్వేలమంత్రి శ్రీ జగజీవన్ రామ్ ప్రసంగిస్తూ సరుకురవాణాకొంచెంగా తగ్గినందువల్లనూ, రైళ్ళు నడపడం చురుకు అయినందువల్లనూ, మొత్తంమీద రవాణాలు జేరవేయనట్టి రైల్వేవాగన్‌ల సంఖ్య చాలా వరకు తగ్గిందన్నారు రవాణాలో రద్దీ తగ్గడం కేవలం తాత్కాలికమనీ, అర్థతన భవిష్యత్తులో రైల్వేల కృషి చాలా ఎక్కువగా ఉండబోతుందన్న నంగతిస్పష్టమేననీ, అయినా యిందుకు రైల్వేలవారు సిద్ధంగా ఉన్నారనీ కూడా చెప్పారు.

"ఈ సంవత్సరం జనవరి నుంచి జూలైవరకు సరుకుల్ని చేరవేసిన వేగన్‌ల సంఖ్య బ్రాడ్ గేజ్ మీద నిరుడు ఇదేకాలంతో పోలిస్తే నూటికి 2.48 వంతులు పెరగ్గా ఈ విషయములో మీటరుగేజిమీదసంఖ్య 1.78శాతం తగ్గింది. అంటే మొత్తంమీద బ్రాడ్ గేజిలో కించిత్తు ఎక్కువగాను మీటరు గేజిలో స్వల్పంగా తక్కువగాను వేగను లోడింగు జరిగిందన్న మాట.

మేంగనిసురాయి రవాణా మొత్తం మీద తగ్గడం, ఈ సంవత్సరం మే నెలలో జరిగిన జంషెడ్పూర్ సమ్మె, జూన్‌లో కలకత్తా, బొంబాయి, మద్రాసు రేవులలో కొనసాగినసమ్మె, ఇవిలేనట్లయితే, బ్రాడ్ గేజిలో వేగను లోడింగు ఇంకా ఎక్కువే ఉండేదట. చెరుకుపంట ఈసమీప కాలంలో అల్పంగా ఉండడంవల్ల మీటరు గేజి లోడింగు తగ్గిందని భావించబడుతున్నది. ఇదేకాక అనేక ప్రాంతాలలో ఎండలు మండిపోవడం, రైల్వేల మీదుగాసాగే సరుకులు రవాణా కొంతవరకు రోడ్లద్వారా జరగడం, మొత్తంమీద వ్యాపారం మందంగా ఉండడం వల్లకూడా వేగను లోడింగు తగ్గిందట.

బొగ్గు రవాణా మాత్రం చాలా బాగా సాగింది. పశ్చిమ బెంగాలు, బీహారు బొగ్గుగనులలో రోజువారీ సగటు లోడింగు 6.1 శాతం పెరిగింది. ఈ సంవత్సరం ఏప్రిలు లో రోజుకి 4.018 వేగన్‌లలో బొగ్గు రవాణా కావడం చరిత్రలోయింతకు ముందెన్నడూ జరుగని విషయం. ఇతర బొగ్గుగనులనుంచికూడా బొగ్గు బాగా రవాణాఅయింది.

ప్రయాణికుల విషయంలో పరిస్థితి చక్కగాఉన్నదని చెప్పలేనందుకు నొచ్చుకుంటూ రైల్వేల మంత్రి మన రైల్వేలు అనేక భాగాల్లో యింకా ప్రయాణికుల రద్దీఉన్నదన్న విషయం జగద్విదితమన్నారు. అన్ని రైల్వేలలోను 1957 నవంబరులో సేకరించిన లెక్కలనుబట్టి బ్రాడ్ గేజులో రద్దీ నూటికి 16 వంతులు మీటరుగేజిలో నూటికి 19.9 వంతులు ఉన్నట్లు తేలినది. 1955లో సేకరించిన లెక్కలనుబట్టి, బ్రాడ్ గేజిలో రద్దీనూటికి 16వంతులు, మీటరుగేజిలో రద్దీ నూటికి 30 వంతులు ఉన్నట్లు తేలింది. ప్రభుత్వం తీసుకుంటున్న వివిధ చర్యలవల్ల రద్దీ క్రమంగా తగ్గుతోందని చెప్పవచ్చును.

రెండవ పంచవర్షప్రణాళిక ముగిసేనాటికి ప్రయాణికుల రవాణాను నూటికి 15 వంతులకు మాత్రమే పెంచడానికి అవకాశం ఉంది.

1957 సెప్టెంబరు 1 వ తేదీన బ్రాడ్గేజిలో సగటుప్రయాణికులరైలు మైళ్ళ సంఖ్య 189,198 అదే తేదీన మీటరుగేజిలో ఆ సంఖ్య 111,255. కాగా, 1958 సెప్టెంబరు 1 వ తేదీన బ్రాడ్ గేజిలో, మీటరు గేజిలో సగటు ప్రయాణికుల రైలు మైళ్ళ సంఖ్య వరుసగా 194,570, 122,197. అక్టోబరు 1 వ తేదీనుండి అహమ్మదాబాదు ఢిల్లీలమధ్య మీటరు గేజిపై వారానికి 3 సార్లు జనతా ఎక్స్‌ప్రెసు నడపాలని సంకల్పించబడింది.

ఢిల్లీ, బొంబాయిలమధ్య, ఢిల్లీ, కలకత్తాలమధ్య, ఢిల్లీ, మద్రాసులమధ్య వారానికి రెండుసార్లు నడిచే ఏర్ కండిషన్డు ఎక్స్‌ప్రెసు రైళ్ళలో అదనంగా కొన్ని 3 వ తరగతి రైలు పెట్టెలను చేర్చడం అయింది. డైనింగు కార్లను ఎక్కువమంది ప్రయాణీకులు వినియోగించని ప్రాంతంలో వాటిని తీసివేసి 3 వ తరగతి రైలు పెట్టెలను ప్రవేశపెట్టడం అయింది. ఈ మొదలైన చర్యలద్వారా రద్దీని తగ్గించడానికి కృషి జరుగుతోంది

పరిశుభ్రమైన భోజన పదార్థాల పొట్లాలను చౌకగా వీలైనన్ని స్టేషన్లలో అమ్మించడానికి ప్రయత్నాలు జరుగుతున్నాయని రైల్వేలమంత్రి వెల్లడించారు.

ఈ సమావేశానికి రైల్వే ఉపమంత్రులు శ్రీ పానవాజ్ ఖాన్, శ్రీ ఎస్. వి. రామస్వామి, పార్లమెంటు సభ్యులు, వాణిజ్య, వ్యాపార, వ్యవసాయిక ప్రతినిధులు, రైల్వే బోర్డు సభ్యులు, ఆయా కేంద్ర మంత్రిత్వ శాఖల ఉద్యోగులు మొదలైనవారు హాజరైనారు.

జాతీయరైల్వే వాడకందార్ల సంప్రతింపుల మండలి, రైల్వేల నిర్వహణలో సాధించిన పురోగతిని స్థూలముగా ప్రశంసించింది. రైలు రోడ్డు రవాణా సమన్వయ సంస్థలను విరివిగా ఏర్పాటు చేయవలసిందని మండలి కోరింది. ప్రయాణీకులకు కల్పిస్తున్న సౌకర్యాలు సంతృప్తికరంగా నేఉన్నా. కొన్ని అదనపు సౌకర్యాలనుకూడా కల్పించవలసిందని కొందరు సభ్యులు సూచించారు. సౌకర్యాలను అభివృద్ధి పరచడం విషయంలో సాధ్యమైనంతా చేస్తామని మంత్రి వివరించారు.

ఈశాన్యం,ఈశాన్యసరిహద్దు, ఆగ్నేయ రైల్వేలలో నష్ట పరిహారపు క్లెయిములను పరిష్కరించడంలో జాప్యం జరుగుతున్నదని కొందరు సభ్యులు ఫిర్యాదుచేయగా, పరిస్థితిని చక్కదిద్దడానికి తీవ్రమైన చర్యలు తీసుకుంటున్నామని రైల్వే బోర్డు సభ్యులు తెలియజేశారు.

రైలు ప్రమాదాలను నివారించడానికి, క్రమశిక్షణ నిబంధనలను గట్టిగా అమలు పరచాలనీ, ప్రమాదాలకు కారకులైనవారిని కఠినంగా శిక్షించాలనీ, ఆఫీసర్లకు సిబ్బందికీ మధ్య సన్నిహితమైన అనుబంధం కల్పించాలనీ సభ్యులు సూచించారు.

అన్ని రైల్వేలలోను ఈ సూచనలు ఇదివరకే అమలు జరుపబడుతున్నాయనీ, రైల్వే జనరలు మానేజర్లు ఇటీవల రైల్వే బోర్డుతో సమావేశమై రైల్వే ప్రమాదాలను గూర్చి దీర్ఘంగా చర్చించారని రైల్వేమంత్రి వివరించారు.

వార్తా చర్చలు

విఫలమయ్యే సూచన

వార్సా, సెప్టెంబరు 23

కమ్యూనిస్టుచైనా రాయబారి వాంగ్‌పింగ్‌నాన్, అమెరికా రాయబారి జాకోబ్ బీం నిన్న యిక్కడనమావేశమై ఫార్మోజా క్లిష్టతపై చర్చలు కొనసాగించారు.

వార్సా చర్చలు ఏసరళిలో సాగినవో ఏపక్షమూ సూచించలేదు కాని రెండువారాలకుమించి ఈచర్చలుకొనసాగడం అమెరికాకు యిష్టంలేదని తెలుస్తున్నది

కృశ్చేవ్ లేఖను అమెరికా తిరస్కరించిన ఫలితంగా రష్యాచైనా-అమెరికా సంబంధాలుచెడిపోయిన దృష్ట్యా ఈచర్చలు ఫలిస్తాయనే నమ్మకం కనిపించడంలేదు.

రాష్ట్రాల అభివృద్ధి ప్రణాళికలకు కేంద్ర సహాయం

ఆంధ్రప్రదేశ్ రూ. 8.51 కోట్లు

న్యూఢిల్లీ, సెప్టెం 23

ఈ సంవత్సరం మే లగాయితు రాష్ట్రాల అభివృద్ధి ప్రణాళికలకున్నూ, కేంద్ర ప్రభుత్వం రాష్ట్రాలకోసమని సూచించిన ప్రణాళికలకున్నూ, కేంద్ర ప్రభుత్వం నుంచి వివిధ రాష్ట్రాలకందిన సహాయం గురించి ఒక ప్రశ్నకు ప్రాతపూర్వకంగా సమాధానమిస్తూ రెవిన్యూ, పౌరవ్యయమంత్రి డా॥ బెజవాడ గోపాలరెడ్డి యీ వివరాలు తెలియజేశారు:-

ఆంధ్రప్రదేశ్‌కి రు. 8.51 కోట్లు, మద్రాసుకి రు 8.35 కోట్లు,మైసూరుకి రు. 6 13 కోట్లు, ఒరిస్సాకి రు. 5.36 కోట్లు తక్కిన రాష్ట్రాలకు:

అస్సాం 3 61, బీహారు 8.21, బొంబాయి 13.99, కేరళ 3.84,మధ్యప్రదేశ్ 9.24, పంజాబ్ 9 00, రాజస్థాన్ 4.66, ఉత్తర ప్రదేశ్ 12.77. పశ్చిమబెంగాల్ 8.61, జమ్ము-కాశ్మీర్ 2 04 కోట్లు.

1958వ సంవత్సరంలో ప్రకృతి కారణాలవల్ల కలిగిన అవాంతరాల వల్ల, వివిధ రాష్ట్రాలకు కేంద్ర ప్రభుత్వం యీ క్రింది రీతిగా సహాయం చేసినట్లు ఆయన లోకసభలో సమర్పించిన ప్రకటన ద్వారా తెలిసింది.

బీహార్‌కు 250 లక్షల ఋణం70.30 లక్షల గ్రాంటు, అలాగే ఉత్తరప్రదేశ్‌కు 70 లక్షల ఋణం 21.74 లక్షల గ్రాంటు, పశ్చిమ బెంగాల్‌కు 300 లక్షల ఋణం 120.50 లక్షలగ్రాంటు.

గ్రామదాన, సంపత్తి దానాలబిల్లు

రిజిస్ట్రేషన్, స్టాంపుఫీజులనుండి మినహాయింపు

న్యూఢిల్లీ, సెప్టెంబరు 23

ఆంధ్రప్రదేశ్ రెవెన్యూమంత్రి శ్రీ కళావెంకట్రావు రేపు సూరత్‌కు బయలుదేరుతారు. ఆయన ప్రస్తుతం ఇక్కడ ఉన్నారు. సూరత్‌లో ఆయన వినోబాభావేతో ఆంధ్రప్రదేశ్ గ్రామదాన బిల్లునుగురించి చర్చిస్తారు.

ఈగ్రామదానబిల్లు త్వరలోనే ప్రచురింపబడగలదు.

గ్రామదాన, సంపత్తిదానాలను రిజిస్ట్రేషన్ స్టాంపు ఫీజులనుండిమినహాయించడానికి యీబిల్లులో అవకాశాలు కల్పింపబడ్డాయి.

కేరళ ఉద్యోగుల జీతాలపరిశీలన

కలకత్తా, సెప్టెంబర్ 23

కేరళలో యీమధ్య జరుపబడిన ఉద్యోగుల జీతాల పునర్నిర్మాణంవిషయమై వివరాలను తెలుసుకొని రావడానికి పశ్చిమబెంగాల్ ప్రభుత్వం తన ఆర్థికమంత్రిత్వశాఖలోని ఒక అధికారిని కేరళకు పంపింది.

భూటాన్ మహారాజాతో ప్రధాని నెహ్రూ సమావేశం

పారో, సెప్టెంబర్ 22

ప్రధాని నెహ్రూ మరియు భూటాన్ మహారాజా జిగ్మి దోర్జీ వాంగ్‌చక్ నేడు సమావేశమైనారు. భూటాన్ మహారాజాను ఆతని బోంగ్ కోటలో నెహ్రూ కలిశారు. కోటలోని వివిధ భాగాలను ప్రధాని నెహ్రూకు ఇందిరా గాంధీకి చూపించారు. తర్వాత మహారాజా ప్రధాని నెహ్రూ బృందానికి విందు ఇచ్చినారు.

యువజనసంఘ ఎన్నికలు

గంభీరరావుపేట, సెప్టెం 23

స్థానిక యువజనసంఘ ఆవరణము నందు యీ నెల 17వ తేదీన ద్వితీయ సంవత్సర యువజనసంఘ కార్యవర్గం యీ దిగువ వారితో యెన్నుకోబడినది:

అధ్యక్షులు ఎస్. లక్ష్మీనర్సయ్య, ఉపాధ్యక్షులు ఎస్. వెంకటరెడ్డి.కార్యదర్శి ఎం. నారాయణరెడ్డి, సహాయ కార్యదర్శి ఎస్. నారాయణగౌడ్, కోశాధికారి ఎం నర్సయ్య, సభ్యులు: కె. లింగారావు. ఎస్ దత్తయ్య,ఆర్. రాంచంద్రారెడ్డి. బి నాగభూషణము, ఎం. రాజేశము.

మహత్తరమైన 4 వ సంయుక్త వారము

ఆదర్శలోక్ సమర్పించు

"తీర్థయాత్ర"

(సతీ పూర్ణమాసి పవిత్ర గాథ)

తా॥ మహిపాల్, జైమాల, హిరాలాల్.

(ఇండియాలోని 300 పుణ్యస్థలాలు గేవాకలర్‌లో చూపబడును)

ప్యాలెస్ & కమల్

హైద్రాబాద్. హైద్రాబాద్.

(Trupix) (ప్రికాష్ పిక్చర్స్ విడుదల)

4 వ సంయుక్త వారం

కుటుంబములకు అత్యుత్తమ కథావస్తువు.

పుష్ప పిక్చర్స్ వారి

* ఘర్ సంసార్ *

తా॥ నర్గిస్, బాల్‌రాజ్ సహానీ, రాజేంద్రకుమార్, షమ్మి, బేబిదేవికా, జానీవాకర్.

నిర్మాత: ఎ. ఎ. నదియద్‌వాల. దర్శకత్వం: వి. యం. వ్యాస్. సంగీతం రవి.

అశోక్ & మనోహర్

హైద్రాబాద్. సికింద్రాబాద్.

Trupix) విజయరిలీజ్.

నేడు 6 0 & 8-30 గం॥

పక్షిరాజావారి

అగ్గిరాముడు తెలుగు

తా॥ ఎన్. టి. రామారావు, భానుమతి, రేలంగి.

ప్రభాత్ - హైద్రాబాద్.

(BAHAR)

సెప్టెంబర్ 26 వరకు ప్రతిరోజు సా॥ 2-30 గం॥ మ్యాటినీ.

ఎ. వి. ఎమ్. వారి "జీవితం" తెలుగు

తా॥ వైజయంతిమాల, ఎస్. వరలక్ష్మి.

ప్రభాత్ హైద్రాబాద్.

(Bahar)

AVM ప్రొడక్షన్స్

నేటి రాత్రి నేటి రాత్రి

బిమల్‌రాయ్ ప్రొడక్షన్స్

"మధుమతి"

తా: దిలీప్‌కుమార్, వైజయంతిమాల, జానీవాకర్, ప్రాణ్, జయంత్, తివారి, తరుణ్‌బోస్.

దర్శకత్వం: బిమల్‌రాయ్. సంగీతం: సలీల్ చౌదరి.

ప్యారడైజ్ & జమ్‌ఖుద్

సికింద్రాబాద్. హైద్రాబాద్.

జమ్‌ఖుద్‌లో 22 సోమవారము నుండి ప్రతిరోజు సా॥ 3-15 గం॥ మ్యాటినీ.

రేడియో సిలోన్ నుండి ప్రతి ఆదివారము ఉ॥ 9-15 గం॥ మరియు ప్రతి గురువారము రాత్రి 8-0 గం॥ కథ, రికార్డులు వినండి.

రషీద్ మెహతా అండ్ కంపెనీ విడుదల.

ఏలువగల ఆస్తి, బ్రహ్మాండమైన వేలం

సిటీ సివిల్ కోర్టు, సూట్ నెం. 246 ఆఫ్ 1958 ఉత్తరువు ననుసరించిన మాతృక ఆస్తి. సికింద్రాబాద్ జనరల్ బజార్ పేరొందిన వ్యాపార కేంద్రమునగల రెండంతస్తులవి 3 మర్లీలు 1958 సెప్టెంబర్ 29 వ తేదీ సోమవారం సా॥ 4-00 గం॥ వేలం వేయబడును. పూర్వపు వచ్చుచున్న అ జి. రు 765/- కిరాయగలట్టివాటిని ప్రదేశమున బహిరంగ కాలములో తుదిసారిగా యెక్కువ పాటదారునికి మాచే విక్రయించబడును

కరపత్రములు పంచిపెట్ట బడుచున్నవి.

జె. మూసా అండ్ సన్స్,

ఆక్షనీర్స్, దివాన్‌దేవిడి, ఫోన్ నెం. (5111).

VARMA PHARMACY PRIVATE Ltd.,

POONA - 2.

ప్రభాత్ మంజన్

పై కంపెనీవారిచే తయారు కాబడిన ప్రభాత్ మంజన్ ఇది బజారులో వాడు మంజనుకన్న శాస్త్రోక్తముగా తయారు చేయబడిన పండ్లపొడి ఇది పండ్లను తెలుపు చేయుటయే కాక అన్ని క్రిములను దూరముచేసి నోటియందు దుర్వాసనలేకుండా చేయును. ఇది వన ఓషధి ప్రకారము తయారు చేయబడినది.

ప్రతిచోట అమ్మబడును.

ఉషా కుట్టుమిషనులు

నగదు లేక వాయిదా పద్ధతులపై పొందవచ్చును.

నవీన ఆకర్షణీయ సులభమైన, వాయిదా పద్ధతులలో ప్రవేశపెట్టబడినవి.

తయారు చేయువారు: ది వైజ ఇంజనీరింగ్ వర్క్సు లిమిటెడ్-కలకత్తా.

డిస్ట్రిబ్యూటర్స్:-

నథూలాల్ జీ

గన్ ఫౌండ్రీ, హైద్రాబాద్, (A. A.) ఫోన్: 5118

రాష్ట్రపతి రోడ్, సికింద్రాబాద్. ఫోన్: 6415

మహాత్మాగాంధి రోడ్, సికింద్రాబాద్.

పట్టణ కంపోస్టు ఉత్పత్తి, పంపిణీ

రాష్ట్రప్రభుత్వ పథకం

హైదరాబాద్, సెప్టెం 23

ద్వితీయ పంచవర్ష ప్రణాళికా కాలంలో పట్టణ కంపోస్టు ఉత్పత్తి, పంపిణీలకు రాష్ట్రప్రభుత్వం ఒక పథకాన్ని మంజూరి చేసింది. మునిసిపాలిటీలు, మేజర్ పంచాయతీలు ఈ పథకాన్ని అమలు జరుపుతారు.

1956-57 మరియు 1957-58 సంవత్సర కాలంలో ఆంధ్ర ప్రాంతంలో 28 స్థానిక సంస్థలకు రు. 4 లక్షల 70 వేల ఆర్థిక సహాయం యివ్వబడింది. కంపోస్టు డెవలప్‌మెంటు ఆఫీసర్ తదితర సిబ్బంది సహాయంతో యీ స్థానిక సంస్థలు 1.66 లక్షల టన్నుల కంపోస్టును ఉత్పత్తిచేసి పంపిణీ చేసినవి. ప్రస్తుత సంవత్సరం ఈ పథకానికి ప్రణాళికలో రు. 80 లక్షలు కేటాయించబడినవి. పట్టణ కంపోస్టు సుమారు 124 వేల టన్నుల్ని ఉత్పత్తి చేసి పంపిణీ చేయవచ్చునని అంచనా వేయబడింది.

ఆంధ్ర ప్రణాళికలో కేటాయించబడిన రు. 3 లక్షలలో 1 లక్ష తెలంగాణ ప్రాంతంలోని స్థానిక సంస్థలకు అప్పుగా యిస్తారు. ఈ ప్రాంతంలో 1 లక్ష 6 వేల టన్నుల కంపోస్టు ఉత్పత్తి కాగలదని అంచనా వేయబడింది.

ఒక ఎకరానికి 5 టన్నుల కంపోస్టు పరిపోతుందనీ, ఒక్క టన్ను కంపోస్టు టన్నులో 40వ వంతు నియ్యం అదనపు ఉత్పత్తికి దోహదం చేస్తుందని అంచనా వేయబడింది.

[ఎ ఎన్.ఎస్]

హన్మంతరాయ గ్రంథాలయం

బాగల్లు, సెప్టెం 23

హన్మంతరాయ గ్రంథాలయ వార్షిక మహాసభ శ్రీ మారం శేఖరయ్య అధ్యక్షతన జరిగినది. సభను శ్రీ బేతి కేశవరెడ్డి (ఎం. ఎల్. ఏ.) ప్రారంభించిరి. ఈక్రింది కార్యవర్గము ఏకగ్రీవంగా ఎన్నుకోబడినది.

అధ్యక్షులు: కె. లక్ష్మీనారాయణ, కార్యదర్శి యం. చిన్న నరసింహారెడ్డి, సంయుక్త కార్యదర్శి: పార్టి వెంకటయ్య, కోశాధిపతి: మారం కైలాసం. కార్యవర్గం: మారం శేఖరయ్య, ఇన్గాల రంగారెడ్డి, యం. రాజమౌళి, ఉప్పల వెంకటయ్య, యల్. గురువారెడ్డి, అన్నెం వెంకట్రామరెడ్డి.

—...

నేటి మార్కెట్ ధరలు

గుళ్ళా బుచ్చయ్యగారి సెంట్రల్ కమీషన్ ఏజంటు

టెలిఫోన్ నెం. 4941

హైదరాబాదు, సెప్టెంబరు 22

	(ఎ0 - రేట్లు. పల్లాలక్కంటికి	
దొడ్డబియ్యం	54-8-0	57-8-0
సెంబర్లు కొ.	57-0-0	60-8-0
పాండర్లు కొ.	65-0-0	70-0-0
తూకలు	34-0-0	42-0-0
వరంగల్ సాంబా	69 8-0	72-0-0
కందులు పెద్దవి	60-12-0	69-0-0
కందులు చిన్నవి	68-0-0	57-0-0
మినుములు	48 8-0	50-0-0
పెసలు	57-0-0	57-8-0
శెల్లం	40-0-0	40-0-0
పెసర్లు కొ.	50 8-0	62-0-0
తెల్లశొన్నలు	41-8-0	42-0-0
పచ్చ శొన్నలు	39 0-0	39-8-0
మిరపకాయలు	150-0-0	220-0-0
పసుపు	52-0-0	58-0-0
పుల్లిగడ్డ కొ.	18-0-0	26-4-0
ఉలవలు కొ.	58-0-0	72 0-0
వల్లపులుసలు	58-0-0	62-0-0
తెల్లనువ్వులు	100-0-0	110-0-0
పద్దలు		
ఆంధ్ర శక్కర (సం.18)		105-8-0
పెద్దకందిపప్పు	80-0-0	85-0-0
చిన్నకందిపప్పు	75-0-0	82-0-0
పెసరపప్పు		69-0-0
పెసరపప్పు		85-0-0
మినుపపప్పు		70-0-0
లంకపిండి		73-0-0
ఆముదాలు	64-9-0	65-0-0
12 శేర్ల మణుగు		
అల్లం	8-0-0	9-0-0
తొల్లిగడ్డ	11-0-0	13-8-0
పల్కు నూనె		17-14-0
ఆలుగడ్డలు		5-0-0

ఈ ప్రకారము యీరోజు అయిన ధరలు వ్రాయించినాము గిట్టిన సరుకులు పంపవచ్చును, తెప్పించుకోవచ్చును.

వెండి బంగారు ధరలు

సముద్రాల రాఘవులుగారి చంద్రయ్య దుకాణం.

సిద్దంబర్ బజార్, ఫోన్. నెం- 4890

హైదరాబాదు, సెప్టెంబరు 20

బంగారం	107-0-0
అశోక చీపులు	107-8-0
సవరను	71-8-0
వెండి తు. 100కి.	185-8-0
చిల్లరకు. 1కి.	1-14-0

తూర్పుపాకిస్థాన్‌లో మంత్రిగా శ్రీరాజేంద్ర సర్కార్ ప్రమాణస్వీకారం

కాంగ్రెసు పార్లమెంటరీపార్టీ అసంతృప్తవర్గం నాయకుడు

ఢాకా, సెప్టెంబర్ 23

తూర్పు పాకిస్థాన్ ప్రభుత్వంలో కొత్తమంత్రిగా శ్రీ రాజేంద్రనాథ సర్కార్ (కాం)నిన్న ప్రమాణస్వీకారం చాంచారు. కాంగ్రెసు పార్లమెంటరీ పార్టీలోని అసంతృప్తవర్గానికి శ్రీరాజేంద్రనాథ సర్కార్ నాయకుడు. ఆయన మరో ముగ్గురు అనుచరులతో గత రాత్రి అసెంబ్లీ మిళ్రిమ పక్షంలో చేరారు.

...—

"అమెరికన్ టి. టి. కె" షెర్మన్ ఆడమ్స్ రాజీనామా

విచారణతో ఐక్ అంగీకారం

వాషింగ్టన్, సెప్టెం 23

అమెరికా అధ్యక్షుడు ఐసెన్‌హోవరికి కుడిభుజంగాఉండే షెర్మన్ ఆడమ్స్ తన పదవిని దుర్వినియోగ పరుచుకొంటున్నాడని విమర్శ వచ్చినందున నిన్న రాజీనామా చేశాడు. ఆతని రాజీనామానువిచారంతో ఐసెన్‌హోవర్ అంగీకరించాడు ఆతనిస్థానే మరొకరిని నియమించే వరకు షెర్మన్ ఆడమ్స్ పదవిలో ఉండగలడు.

వ్యాపారస్తుడు మంచి ధనవంతుడునైన తన స్నేహితుడినుండి షెర్మన్ ఆడమ్స్ బహుమతులు స్వీకరిస్తున్నాడనీ దీని వెనుక ఏదో కుంభకోణం ఉందనీ గతకొన్ని నెలలుగా అమెరికాలో గోలబయలు దేరింది. షెర్మన్ ఆడమ్స్ ప్రెసిడెంట్ అసిస్టెంటుగా పని చేశాడు. ప్రభుత్వ ఏజన్సీల వ్యవహారంలో గోడ్‌విన్ (ఆడమ్స్ మిత్రుడు)కు లాభంచేట్టుగా ఆడమ్స్ వ్యవహరిస్తున్నాడని ఆరోపణలు చేయబడ్డాయి. ఆతని రాజీనామాను రిపబ్లికన్లు, డెమోక్రాట్లుకూడా కోరారు.

గత రాత్రిఒక టెలివిజన్ ప్రసంగం కాస్తూ షెర్మన్ ఆడమ్స్ తానేమీ తప్పుమాత్రం చేయలేదనీ అయినా ప్రస్తుత పరిస్థితుల్లో తాను పదవిలో ఉండడం ఐక్ ఆశలూ పాధనకు ఆటంకం కావచ్చునేమో అనే అభిప్రాయంతో రాజీనామా ఇస్తున్నానని తెలిపాడు తాను పదవిలోఉంటే నవంబరు ఎన్నికల్లో తిరిగి రిపబ్లికన్లు అధికారానికి రాజాలక పోతారేమోనని కూడా ఆడమ్స్ ఆలోచించాల్సి వచ్చిందట తాను ఉద్యోగంనుండి విరమిస్తే వ్యక్తిగతంగా లాభపడగల కొందరు తనపై దుష్ప్రచారం ప్రారంభించారని షెర్మన్ ఆడమ్స్ తెలిపాడు. తాను మొట్టమొదటే రాజీనామా ఇచ్చి ఉంటే తాను దోషినని అందరూ నిర్ణయించుకుంటారేమోననే భావంతో తాని న్యాయ్యా దుష్ప్రచారాన్ని సహించాల్సి వచ్చిందని షెర్మన్ ఆడమ్స్ అన్నాడు.

.....

అద్దెకొనుగోలు పద్ధతిపై ట్రాక్టర్ల పంపిణీ

రైతులకు ప్రోత్సాహకరంగా ఉన్నదని వివరణ

హైదరాబాద్, సెప్టెం 23

అద్దె-కొనుగోలు పద్ధతిపై ట్రాక్టర్ల పంపిణీ పథకం రైతులలో చాలా వ్యాప్తికి వస్తున్నట్లు వ్యవసాయశాఖ ప్రతినిధి ఒకరు అన్నారు.

వ్యవసాయశాఖ 1957-58 సంవత్సర కాలంలో రు. 12.339 లక్షల ఖర్చుతో 79 ట్రాక్టర్లను కొన్నది. అందులో 67 ట్రాక్టర్లు 1957-58 సంవత్సర కాలంలో పంపిణీ చేయబడినవి. ఈ సంవత్సరం తొలి ఆరు మాసాలలో మరో 12 ట్రాక్టర్లు పంపిణీ చేయబడినవి

భరించగల రైతులకు అద్దె-కొనుగోలు పద్ధతిపై 75 ట్రాక్టర్లను పంపిణీ చేయాలని వ్యవసాయశాఖ నిర్ణయించినది.

ప్రతి ట్రాక్టర్ 40) ఎకరాల భూమిని సేద్యం చేస్తుందనీ, ఎకరానికి వాళ్లోవంతు టన్నుచొప్పున అదనపు ఉత్పత్తి లభిస్తుందనీ అంచనా వేయబడింది. (ఎ-ఎస్-ఎస్)

అన్నీబీసంట్ వారోత్సవం

హైదరాబాద్, సెప్టెం 23

నిన్న హనుమాన్ టేక్డీలోని దివ్యజ్ఞాన మందిరంలో న్యాయమూర్తి ఎ. రంగనాథంరెడ్డి 'డా॥ అన్నీబీసంట్ వారోత్సవం'కు ప్రారంభోత్సవం చేశారు.

దివ్యజ్ఞాన సమాజ అధ్యక్షుడు నవాబ్ మన్సాత్‌జంగ్ అధ్యక్షత వహించారు.

రాజకీయాలు, మతం విషయమై డా॥ బీసంట్ భారతదేశంలో చేసిన కృషిని అభినందిస్తూ ప్రసంగాలు జరిగినవి. అన్ని మతాలలోనూ పార్థనలు జరపడంతో ఉత్సవం ప్రారంభమైనది-

వ్యవసాయాభివృద్ధి విషయమై మైసూరులో జరిగిన అంతర్జాతీయ సమావేశానికి పూర్వం జరిగిన చర్చలలో పాల్గొంటున్న అమెరికా వ్యవసాయ ఉపమంత్రి డాక్టర్ పారల్ బర్గ్: ప్రభుత్వం ప్రజల అవసరాలను తీర్చేపనులే చెయ్యాలి గాని తమ ఇష్టానుసారం ప్రవర్తించకూడదన్న అబ్రహాం లింకన్ వాక్కులను ఆయన ఉదాహరించారు.

వచ్చే సోమవారం బర్మా పార్లమెంటు రద్దు

నవంబరు 2 లోగా జనరల్ ఎన్నికలు

రంగూన్, సెప్టెం 23

వచ్చే సోమవారంవాడు బర్మా పార్లమెంటు రద్దుచేయబడుతుందనీ నవంబరు 29 లోగా కొత్త జనరల్ ఎన్నికలు జరుగుతాయనీ అభిజ్ఞవర్గాల ద్వారా తెలుస్తున్నది.

పార్లమెంటు రద్దయిన తర్వాత 60 రోజుల్లోగా ఎన్నికలు జరగాలని బర్మా రాజ్యాంగంలో ఉంది.

1958-59 బడ్జెటును పార్లమెంటు రద్దయిన మరునాడు అధ్యక్షుని ముద్రతో ఆమోదింపబడినట్లు ప్రకటిస్తారని కూడా తెలుస్తున్నది.

.....

ట్రాక్టర్లమరమ్మత్ చేసే వర్క్‌షాపు

ఈ సంవత్సరంకూడా కొనసాగించాలని నిర్ణయం

హైదరాబాద్, సెప్టెంబర్ 23

ట్రాక్టర్లు ఇతర వ్యవసాయ పరికరాల మరమ్మతుకు, పరిపోషణకుగాను బాపట్లలో ఒక ట్రాక్టర్ వర్క్‌షాపును వ్యవసాయశాఖ ప్రారంభించినది

ప్రతి ట్రాక్టరును ప్రతినాలుగేండ్లకు ఒకసారి వరాలింగ్ చేయాలనీ, దీనికి ప్రస్తుత ఉద్యోగబృందం పరిపోనందున నలుగురు జూనియర్ మెకానిక్‌లు, ఒక వెల్డర్‌ను 1957-58 సంవత్సరంలో నియమించారు. రు 40 వేల ఖర్చయింది.

1958 59 సంవత్సరంలో కూడ ఈవర్క్‌షాపును కొనసాగించాలని నిర్ణయించి, ప్రణాళికలో రు.8 వేలను కేటాయించారు

— —

అమెరికా నవలా కారిణి మృతి

న్యూయార్క్, సెప్టెం 23

అమెరికా నవలా కారిణి మేరీ రాబర్టురైన్ హార్ట్ గతరాత్రి తన 82వ యేట చనిపోయింది రైన్ హార్ట్ దాదాపు 60నవలలవరకూ వ్రాసింది

— —

శ్రీ ఊటుకూరి నరసింహారావు

కొత్త ఢిల్లీ, సెప్టెంబర్ 28

ఆంధ్రప్రదేశ్ హరిజన సేవక్ సంఘ ప్రధానకార్యదర్శి శ్రీ ఊటుకూరి నరసింహారావు, హోంమంత్రి పండిత గోవిందవల్లభపంతును సందర్శించి ఆంధ్రప్రదేశ్‌లో జరుగుచున్న అస్పృశ్యతా నివారణ కార్యక్రమాలు వివరించారు. ఈవిషయంలో భారతప్రభుత్వము, ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వము హరిజన సేవక సంఘమునకు చేయుచున్న సహకారముపట్ల ఆయన కృతజ్ఞత వెల్లడించారు.

శ్రీ నరసింహారావు రాష్ట్రపతి డాక్టర్ రాజేంద్రప్రసాద్‌ను కూడా చూడగలరని భావించబడుచున్నది.

...—

రేడియో సంగీత పోటీఫలితాలు

హైదరాబాద్, సెప్టెం 23

ఆలిండియా రేడియో హైదరాబాద్ కేంద్రంలో ఈనెల 15 నుండి 19 వరకు జరిగిన సంగీత ప్రాథమిక పోటీలలో ఈ దిగువ వారు ఎన్నుకోబడినారు వీణ మద్రాసు, ఢిల్లీలలో అక్టోబరులో జరిగే అంతిమ పోటీల్లో పాల్గొంటారు.

శ్రీమతి వి. జయామణి (కర్ణాటక గాత్రం), శ్రీమతి శకుంతలా రామన్ (హిందూస్థానీ గాత్రం), శ్రీ జియావుల్ హసన్ (సితార్).

కలకత్తామీదుగా జపాన్‌కు రాష్ట్రపతి ప్రయాణం

వెంట కేంద్ర వాణిజ్య మంత్రి శ్రీ నిత్యానంద కనుంగో కూడా

న్యూఢిల్లీ, సెప్టెం 23

రాష్ట్రపతి డా॥ రాజేంద్రప్రసాద్ తన జపాన్ పర్యటనలో మొదటి ఘట్టంగా యీవేళ ప్రత్యేక రైలులో కలకత్తాకు బయలుదేరి వెళ్లారు.

న్యూఢిల్లీ స్టేషన్‌లో ఆయనకు గౌరవ వందనం సమర్పింపబడింది. రాయబారులు, కేంద్ర మంత్రులు, ఎం పిలు సివిల్, మిలిటరీ అధికారులు ఆయనకు వీడ్కోలివ్వడానికి హాజరైనారు.

రాష్ట్రపతి ప్రసాద్ రేపు ఉదయానికి కలకత్తా చేరుకుంటారు. అక్కడ రాజభవన్‌లో బస చేసి గురువారం ఉదయం 9-15 లకు ప్రత్యేక ఎయిర్ ఇండియా ఇంటర్నేషనల్ సూపర్ కాన్‌స్టలేషన్ విమానంలో జపాన్‌కు బయలుదేరుతారు-ఆయనవెంట కేంద్ర వాణిజ్య పరిశ్రమలమంత్రి శ్రీ నిత్యానంద కనుంగో, సొంత పరివారమూ ఉన్నారు.

జపాన్‌లో రాష్ట్రపతి పర్యటన యీనెల 28న ప్రారంభమవుతుంది. గత సంవత్సరం ప్రధాని నెహ్రూ జపాన్ వెళ్ళివచ్చారు. ఉభయదేశాల మధ్య సన్నిహిత స్నేహసంబంధాలకు వాణిజ్య సంబంధాలకు ఈ పర్యటనలు చిహ్నాలు. ఇండియానుండి ఇనుము ఖనిజం ఎక్కువగా జపాన్ దిగుమతి చేసుకొంటున్నది ఉభయ దేశాల మధ్య ఆర్థిక సాంకేతిక సహకారం విస్తరింపగలదని ఆశింపబడుతున్నది.

ఇతరబహుమతులతోపాటు జపాన్ చక్రవర్తికిగాను రాష్ట్రపతి డా॥ ప్రసాద్ మూడు బోధి మొక్కలను తీసుకువెళ్ళుతున్నారు.

గురువారంనాడు రాష్ట్రపతి కలకత్తాలో స్వాతంత్ర్యయోధుల చిత్రపటాలుండే భవనం-మహాజాతి సదన్-కు ప్రారంభోత్సవం జరుపుతారు.

.....

ఆంధ్ర భూమి పరిమితి బిల్లు

కాంగ్రెసు శాసన సభ్యుల విమర్శ

కాకినాడ, సెప్టెం 23

కాకినాడ, రామచంద్రపురం పెద్దాపురం తాలూకాలభూస్వాముల సమావేశం ఒకటి సెప్టెంబర్ 18వ తేదీన మేడపాటిసూర్యయ్య అధ్యక్షతలో జరిగింది. శ్రీ కర్రిసీతారామరెడ్డి సభికుల్ని ఆహ్వానించారు.

డా॥ లక్కరాజు సుబ్బారావు ప్రసంగిస్తూ భూమి పరిమితి బిల్లువలన భూమి తునకలుగా అయ్యే ప్రమాదం ఉందన్నారు.

శ్రీ అప్పరాల రామారావు, ఎం. ఎల్. సి. (రాజమండ్రి) సహకార సేద్యం విధంమై తీసుకుందన్నారు.

శ్రీ దురిశేటి గోపాలరావు, ఎం ఎల్. ఏ శ్రీ ఎం. వి. శాస్త్రి, ఎం- ఎల్-సి; శ్రీ ఎస్- బి- పి- బి- కె. సత్యనారాయణరావు, ఎం- ఎల్- సి., శ్రీ సత్యనారాయణమూర్తి, ఎం. ఎల్. సి. (రాయవరం) కూడ బిల్లును విమర్శిస్తూ ప్రసంగించారు.

—

ముఖ్యమంత్రి శ్రీనీలం సంజీవ రెడ్డి ఢిల్లీనుండి

23వ తేదీ ఉదయం జి. టి. ఎక్స్‌ప్రెస్‌లో హైదరాబాద్ చేరుకున్నారు.

కాళికాదేవిని తృప్తిపరచడానికి కన్నకుమారుని హత్య!

ఘజియాబాద్, సెప్టెం 23

మూడవిశ్వాసాలు గల హరిసింగ్ అనే ఒక పాకీవాడు కాళికాదేవిని "తృప్తిపరిచే నిమిత్తం" తన సొంత కుమారుడయిన నాలుగు సంవత్సరాల వీరేందర్‌ను హత్యచేశాడు.

కాళికాదేవి తమలికి సంతృప్తిచెంది తన దారిద్ర్యాన్ని యితర చిక్కుల్ని తొలగించగలదని అనుకుంటున్నానని ఆయన పోలీసులకు చెప్పాడు.

ఆ బాలుని బలియివ్వమనితన అంతరాత్మ ప్రబోధించినదనిచెప్పాడు. నిన్న తన కుటుంబంలోని యితర సభ్యులు బయటకు వెళ్ళినప్పుడు కత్తితోపొడిచి హరిసింగ్ తనకుమారుని చంపాడు. ఆతర్వాత ఆ శరీరాన్ని కాళికాలయానికి తీసుకొనివెళ్ళి ఆ రక్తాన్ని దేవాలయానికివాని కాళికాదేవి విగ్రహానికి రక్తపుబొట్టు పెట్టి నృత్యం చేశాడట

పోలీసులు దేవాలయానికివెళ్లి అతనిని అరెస్టుచేశారు.

.....

ప్రధాన సమస్యల పరిష్కారానికి మార్గం

పార్టీ రాజకీయాలతో ప్రమేయం లేని గోష్ఠులేనని ఒక ప్రకటన

హైదరాబాద్, సెప్టెం 23

దేశం నేడు ఎదుర్కొంటున్న క్లిష్ట సమస్యల పరిష్కారానికి రాజకీయాలకు అతీతంగా చర్చాగోష్ఠుల ఏర్పరచడంవల్ల ప్రజాభిప్రాయం సరిగా ప్రస్ఫుటమై పరిష్కార మార్గం లభించగలదనడానికి ఇటీవల "రాష్ట్ర భూసంస్కరణల"పై నిర్వహింపబడిన చర్చాగోష్ఠిని తార్కాణంగా తీసుకొనవచ్చునని భూదాన కార్యకర్త శ్రీ బాల్ చంద్ శ్రీనివాసరావు తెలుపుచున్నారు.

దీనికి రాష్ట్రపు వివిధ రాజకీయ పక్షాలకు చెందిన ఎం ఎల్. ఎ లు, ఎం. ఎల్. సిలు స్వతంత్రసభ్యులుఇతరప్రముఖులుహాజరైనారు ఇందుసభ్యులు తెలంగాణా ప్రాంతీయ కాంగ్రెసు కమిటీ అధ్యక్షులు శ్రీ పి.వి. నర్సింహారావు, తెలంగాణా ప్రాంతీయ మండల అధ్యక్షులు శ్రీ అచ్యుతరెడ్డి, రాష్ట్ర శాసన సభ డిప్యూటీ స్పీకరు శ్రీ కొండా లక్ష్మణ్, మాజీమంత్రులు శ్రీ గోపాల్ రావు ఎక్బోటే, డా॥ చెన్నారెడ్డి, ఆంధ్రప్రదేశ్ రైతు సంఘాధ్యక్షులు లక్ష్మీనరసింహారెడ్డి హైదరాబాద్, నల్లగొండ, మెదకు జిల్లాల కాంగ్రెసు అధ్యక్షులు

యీచర్చా గోష్ఠివల్ల భూసంస్కరణల గురించి ఇంతకు పూర్వము లేని సౌమ్య వాతావరణము ఏర్పడినది. తెలంగాణాలో యింతకుపూర్వము అమలులోగల భూశాసనాన్ని యథాతథంగా ఉంచడం బాగని ఈగోష్ఠిలో పాల్గొన్నవారు అభిప్రాయపడినారు. యిటువంటి సమావేశాల ప్రాముఖ్యమును గమనించినచో అనేకచిక్కుసమస్యల పరిష్కారమునకు దోహదము లభించగలదు.

శానిటరీ ఇన్స్‌పెక్టర్ల పార్టు 2 పరీక్షా ఫలితాలు

హైదరాబాద్, సెప్టెం 23

గత జులైలో జరిగిన శానిటరీ ఇన్స్‌పెక్టర్ల సర్టిఫికెట్ పార్టు2 పరీక్షా ఫలితాలు యీ దిగువ ఇవ్వబడుతున్నాయి:

శానిటేషన్, హైజీన్

విశాఖపట్నం మెడికల్ కాలేజి: 1 నుండి 6 8 9 13 14 16 17 19 23 25 26 29 30 32 32 ఎ 33 35 36 37 39 నుండి 46 49 50 52 53 54 56 58 నుండి 65 68 69 72 74 77 79 81 నుండి 91 93 నుండి 96 వరకు.

గుంటూరు మెడికల్ కాలేజి: 97 నుండి 103 07 10 11 13 నుండి 119 124 నుండి 141 43 44 46 48 49 51 నుండి 154 56 57 58 61 63 64 66 నుండి 74 77 80 నుండి 84 86 87 89 91 94 96 99

ప్రివెంటివ్ మెడిసన్

విశాఖపట్నం ఆంధ్రా మెడికల్ కాలేజి: 1 నుండి 6 8 9 10 12 నుండి 18 21 నుండి 26 27 ఎ 29 30 31 32 32 ఎ 34 నుండి 37 39 నుండి 43 45 46 47 49 50 52 నుండి 65 67 68 69 72 74 76 77 79 81 నుండి 84 87 నుండి 91 93 నుండి 96

గుంటూరు మెడికల్ కాలేజి: 97 98 99 101 03 10 11 13 నుండి 17 19 21 24 నుండి 27 30 నుండి 41 43 44 46 48 49 51 నుండి 54 56 నుండి 61 63 64 66 నుండి 74 77 78 80 నుండి 89 91 93 94 96 నుండి 99.

పబ్లిక్ హెల్త్ అడ్మినిస్ట్రేషన్

విశాఖపట్నం ఆంధ్ర మెడికల్ కాలేజి: 1 నుండి 4 6 8 9 12నుండి 14 17 18 21 23 25 26 29 30 32 32 ఎ 36 37 39 40 42 43 45నుండి 50 52నుండి 54 56 నుండి 65 68 నుండి 72 74 77 79 81 నుండి 85 87 నుండి 91 93 నుండి 96

గుంటూరు మెడికల్ కాలేజి: 97 98 100 నుండి 105 107 108 110 నుండి 119 121 124 నుండి 135 137 138 140 141 146 148 149 151 153 నుండి 158 160 నుండి 164 166 168 170 నుండి 174 178 180 నుండి 185 187 189 నుండి 191 194 196 199 200శీ; 202 జి.

.....

ఢిల్లీలో కోతుల్ని పట్టేవాని నియామకం

న్యూఢిల్లీ, సెప్టెంబర్ 23

కోతుల్నిపట్టడానికి ఒకనిని నియమించాలని న్యూఢిల్లీ మునిసిపల్ కమిటీ నిర్ణయించినది

వార్తా ఎజెన్సీలు, సౌత్ ఎజెన్సీల్లో కోతులు చాల ఉన్నవని ఎం పి. లు తరచు ఫిర్యాదులు చేస్తున్నారు.

వాటిని కాల్చి చంపాలని కమిటీ సూచించగా చాలమంది ఎం. పి. లు అభ్యంతరంచెప్పారు. దానితోకోతుల్ని పట్టేవానిని నియమించాలని కమిటీ అధ్యక్షుడు నిర్ణయించారు.

.....

లాలా హరదేవ్‌సాహే అఖిల భారత గోహత్యా నిరోధ సమితి

కార్యదర్శి నేడు హైదరాబాద్‌కువస్తున్నారు.

ప్రభుత్వంచే ప్రయివేటు పాఠశాలల స్వాధీనం

పథకం పశ్చిమగోదావరి, చిత్తూరు జిల్లాలకు కూడా విస్తరణ

హైదరాబాద్, సెప్టెం 23

ప్రయివేటుయాజమాన్యాలోనున్న పాఠశాలల్ని ప్రభుత్వ కంట్రోలుకు తెచ్చే పథకాన్ని మరిరెండు జిల్లాలకు విస్తరింప జేసినట్లు విద్యామంత్రి శ్రీ పట్టాభిరామారావు నేడు విలేఖరులకు తెప్పారు. ఆ జిల్లాలు పశ్చిమ గోదావరి, చిత్తూరు.

నెల్లూరు పాఠశాలలు లోగడనే స్వాధీన పర్చుకోబడినవి అనంతపురం, విశాఖపట్నం జిల్లాల పాఠశాలకు సంబంధించి ఈ పథకం యీ సంవత్సరం అమలు జరపబడుతున్నది.

ప్రయివేటు మేనేజిమెంట్లు సమర్థవంతంగా నడుపుతున్న పాఠశాలల్ని ప్రభుత్వం తీసుకోదని విద్యామంత్రి అన్నారు.

మిషనరీ సంస్థలకు మినహాయింపు ఉండదని ఆయనన్నారు.

ఆంధ్రప్రదేశ్‌కు స్పోర్ట్సు కౌన్సిల్

నిర్మాణానికి ప్రభుత్వయోచన

హైదరాబాద్, సెప్టెం 23

ఆంధ్రప్రదేశ్‌కై స్పోర్ట్సు కౌన్సిల్ నిర్మాణానికి రాష్ట్రప్రభుత్వం ఆలోచిస్తున్నది.

పత్రికా ప్రతినిధులకు ఈ విషయాన్ని తెలుపుతూ ప్రస్తుతం తెలంగాణాకుగల స్పోర్ట్స్ కౌన్సిల్‌గా పునర్నిర్మించబడి పూర్తి రాష్ట్రానికి విస్తరింప చేయబడగలదని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ఆంధ్రప్రదేశ్‌లో క్రీడల ప్రోత్సహింప దలుస్తున్నదని మగతా రాష్ట్రాలలో స్పోర్ట్సు కౌన్సిళ్ళు ఉన్నాయని వీరు సూచించారు.

హైదరాబాదు పురపాలక సంఘము

హైదరాబాదు పురపాలక సంఘము యొక్క నెలవారి సమావేశము కార్పొరేషన్ హాలులో 30 సెప్టెంబర్ 1958 మంగళవారం సాయంత్రము 4-0) గంటలకు జరుగును. ఈ క్రింది విషయములు ఆలోచించబడును.

(1) సభాచర్యను ధ్రువీకరణ.
(2) ప్రశ్నలు.
(3) స్పెషల్ కమిటీ నిర్మాణము, దాని సభ్యుల ఎన్నికలనుగురించి పురపాలకసంఘ కార్యదర్శి సమర్పించిన జ్ఞప్తిక.
(4) రిలీఫ్ ఫండ్ కమిటీకి యిద్దరు సభ్యుల ఎన్నికనుగూర్చి పురపాలక సంఘ కార్యదర్శి జ్ఞప్తిక.
(5) 15-9-58 నుండి 14-9-60 వరకు రెండు సంవత్సరముల కాలమునకు ఉస్మానియా విశ్వవిద్యాలయపు సెనెట్‌కు నామకరణము చేయబడవలసిన ఇద్దరు పురపాలకసంఘ కౌన్సిలర్లను గురించి మునిసిపల్ కమిషనర్‌నుండి జ్ఞప్తిక.
(6) జాయింటు కమిటీ అక్ట్రాయ్‌కొరకు ఇద్దరు సభ్యుల ఎన్నికనుగూర్చి జాయింటు కమిటీ అక్ట్రాయ్ యొక్క తీర్మానము
(7) ఆస్తి పన్నునుగురించిన పిటీషనుకు సంబంధించి ప్రకటనగురించి స్థాయీ సంఘపు తీర్మానము.
(8) "లో ఇన్‌కం గ్రూప్ హౌసింగ్ స్కీం" క్రింద కట్టబడిన ఇండ్లకు ఒక గరిష్ట యెక్కువచేయుటకు స్థాయీసంఘ తీర్మానము.
(9) "లో ఇన్‌కం గ్రూప్ హౌసింగ్ స్కీం" క్రింద హైదరాబాదు పురపాలక సంఘముచే కట్టబడిన ఇండ్ల అలాట్ మెంటునుగూర్చి స్థాయీ సంఘ తీర్మానము.
(10) పురపాలక సంఘ సిబ్బంది మరియు కూలివారికి పిటిషనుపెట్టి అలవెన్సు చెల్లించుటనుగూర్చి స్థాయీ సంఘ తీర్మానము.
(11) పనివారల పునర్వికలనమునుగురించి లేబర్ యూనియన్ల డిమాండ్లను పరిశీలించుటకు ఒక అడ్‌హాక్ కమిటీని ఏర్పాటుచేయుటకు స్థాయీ సంఘ తీర్మానము.
(12) బల్దియా సహకారయూనియన్ యొక్క డిమాండ్లనుగురించి స్థాయీ సంఘ తీర్మానము.
(13) మునిసిపల్ మజ్దూర్ సభ యొక్క డిమాండ్లనుగురించి స్థాయీసంఘ తీర్మానము.
(14) మాడల్ షెడ్యూల్ అక్ట్రాయ్ మంజూరు అయ్యేవరకు కొన్నివస్తువుల మీది అక్ట్రాయి రేట్లతగ్గింపును వాయిదావేయుటనుగూర్చి అక్ట్రాయ్ జాయింటు కమిటీ తీర్మానము.
(15) అక్ట్రాయ్ మాడల్ షెడ్యూల్‌నుగూర్చి అక్ట్రాయ్ జాయింటు కమిటీ తీర్మానము.
(16) హైదరాబాదు పురపాలక సంఘ హద్దులలో సి. సి. బి రమ్ము నుకట్టుటకై మునిసిపల్ కమిషనర్ తీర్మానము.

బి. ఆర్. కపూర్,
మునిసిపల్ కార్యదర్శి.

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం

చిన్న టెండరు నోటీసు

ఆంధ్రప్రదేశ్ విధాన పరిషత్తు ఎయిర్‌కండిషనింగ్ యంత్రము నమర్చుట.

హైదరాబాదులో ఆంధ్రప్రదేశ్ విధాన పరిషత్తుకు ఎయిర్‌కండిషనింగ్ యంత్రమును సప్లయిచేసి, దానిని అమర్చుటకు టెండర్లు కోరబడుచున్నవి.

అవసరమైన వివరములు, ఆ భవనం డ్రాయింగులు, తే. 26-9-58 నుండి 4-10-1958 వరకు హైదరాబాదు నెం. 1. స్పెషల్ డివిజన్ ఎక్జిక్యూటివ్ ఇంజనీరు కార్యాలయములో ఆఫీసు పనివేళలలో చూచుకొనవచ్చును.

టెండర్లు పి. డబ్ల్యు. డి. హెడ్ క్వార్టర్స్ సర్కిల్ సూపరింటెండింగ్ ఇంజనీరుగారికే 7-10-1958 మంగళవారం సా॥ 4 గంటలకు స్వీకరింపబడును.

బయానా ధనం క్రింద నామమాత్రంగా రు. 3000 లు ప్రభుత్వ ట్రెజరీలోగాని, రిజర్వుబ్యాంకు లేక స్టేట్ బ్యాంకులోగాని జమకట్టి సదరు చలానా టెండరుతో జతపరచవలెను. ఇందుకొరకు మనియార్డర్లు, బ్యాంక్ డ్రాఫ్టులు అంగీకరించబడవు.

అర్హరు యిచ్చిన 8 వారాలలోగా యంత్రము సప్లయిచేయుట, బిగింపు చేయుటకూడా పూర్తికావలెను.

ఏ సామగ్రికికూడ దిగుమతి లైసెన్సులు యివ్వబడవు.

పోస్టుద్వారా వివరములు ఏవీ పంపబడవు. హైదరాబాదు నెం. 1 పి. డబ్ల్యు. డి. స్పెషల్ డివిజన్ ఎక్జిక్యూటివ్ ఇంజనీరు కార్యాలయానికి తమ ప్రతినిధిని పంపి వివరాలు తెలుసుకోవచ్చును. టెండరు పత్రములు అదే కార్యాలయములో అమ్మకం పద్దుతో పనో సెట్టు 1కి రు. 11.00 ల చొలకు లభించగలవు. ఈ డబ్బు ముదరా యివ్వబడదు. టెండర్లు దిగువ సంతకముచేసిన అధికారికే 7-10-58 మంగళవారము 4-30 గంటలకు తెరువబడును.

సం. సూపరింటెండింగ్ ఇంజనీరు,
పి